www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 224 | మంగళవారం 16, ఏప్రిల్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00




# ఆగస్టు 15 వరకు రుణ మాఫీ

- ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతాం
- రుణమాఫీ విషయంలో వెనకడుగు వేసేదే లేదు
- త్వరలోనే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు
- కమిటీల ద్వారా లబ్ధిదారులకు అందిస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక హామీ

వివరాలు 5లో



అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనకడుగు వేసేది లేదన్నారు. త్వరలోనే అర్హులైన వారిని ఇందిరమ్మ కమిటీల ద్వారా గుర్తించి.. లబ్ధిదారులకు అన్ని పథకాలు అందిస్తామన్నారు. రాష్ట్రంలోని ముదిరాజ్ లకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కీలక హామీ ఇచ్చారు.



## ఏపీలో కొత్త డ్రామా నడుస్తోంది

**జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు**

ఏపీలో ప్రధాన పార్టీల అధినేతలపై వరుసగా రాళ్ల దాడులు జరుగుతున్న విషయం తెలిసిందే. ఏపీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ రెడ్డి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై జరిగిన రాళ్ల దాడి ఘటనలు తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

వార్త 2లో

## ఆరు గ్యారెంటీలపై సమాధానం ఇవ్వండి

వార్త 2లో

- రైతులకు ఇచ్చిన హామీల సంగతి ఏమయ్యింది
- బిజెపి రైతు దీక్షలో కిషన్ రెడ్డి ప్రశ్నలు



భారాస హయాంలో రైతులకు అన్నివిధాలుగా అన్యాయం జరిగిందని కేంద్ర మంత్రి, తెలంగాణ భాజపా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. హైదరాబాద్ బిజెపి కార్యాలయంలో నిర్వహించిన రైతు దీక్షలో ఆయన మాట్లాడారు.



వార్త 2లో

## గత పదేళ్ల ఎన్డీయే పాలన ట్రైలర్ మాత్రమే.. ఇంకా చేయాల్సింది చాలా ఉంది : ప్రధాని మోదీ



## లిక్కర్ కేసులో కవితకు రిమాండ్ పొడిగింపు

- 23 వరకు జ్యుడిషయల్ రిమాండ్ విధింపు
- విచారణకు సహకరించడం లేదన్న సిబిఐ
- బయట బిజెపి చెప్పిందే..
- సిబిఐ అడిగిందన్న కవిత

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. ఈ నెల 23 వరకు కవితకు రౌస్ అవెన్యూ జ్యుడీషియల్ కస్టడీ విధించింది. కోర్టులిక్కర్ స్కామ్ కేసులో కవితను మూడు రోజులు సీబిఐ కస్టడీకి అప్పగించారు. ఈ మూడు రోజుల కస్టడీ నేటితో ముగియడంతో.. ఆమెను రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా సీబిఐ తరపు న్యాయవాదులు, కవిత తరపున న్యాయవాదుల మధ్య వాదోపవాదనలు జరిగాయి. 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి ఇవ్వాలని సీబిఐ కోరింది.

వార్త 2లో



## నిజామాబాద్‌లో పసుపు బోర్డుకు కాంగ్రెస్ సిద్ధం...

నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి

వార్త 2లో

## ఆరు గ్యారెంటీల పేరుతో అరచేతిలో వైకుంఠం

- తులం బంగారం ఏమైందమ్మా ప్రియాంక గాంధీ..?
- రెండు లక్షల రుమాఫీ ఒక్కరికైనా అయిందా..?
- రేవంత్ రెడ్డి నీళ్లు రాకుండా అడ్డుకుంటున్నారు..
- ఎమ్మెల్యే హరీశ్‌రావు

వార్త 2లో



అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతో అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీపై సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే నిప్పులు చెరిగారు. ఆడ పిల్లల పెళ్లిళ్లకు ఇస్తామన్న తులం బంగారం హామీ ఏమైందంటూ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నిం చారు.



## సుప్రీంలోనూ కేజ్రీకి దక్కని ఊరట

వార్త 2లో

అరెస్ట్‌పై విచారణ 29కి వాయిదా
సమాధానం ఇవ్వాలంటూ ఇడికి నోటీసులు

# ఏపీలో కొత్త డ్రామా నడుస్తోంది

## జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఏపీలో ప్రధాన పార్టీల అధినేతలపై వరుసగా రాళ్ల దాడులు జరుగుతున్న విషయం తెలిసిందే. ఏపీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ రెడ్డి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై జరిగిన రాళ్ల దాడి ఘటనలు తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ విషయంపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం నాడు గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ఏపీలో కొత్త డ్రామా నడుస్తోందని అన్నారు. ఆయా పార్టీల నేతలను రాళ్లతో కొట్టడం ఏంది? అని ప్రశ్నించారు. ఏపీలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రావాలని.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాళ్లతో కొట్టుకునే వ్యవస్థ ఉండదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏపీలో స్వయం పాలన వచ్చింది తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించడంతోనేనని చెప్పారు. ఏపీ సీఎం మీ దగ్గరే ఉన్నారని మీ గల్లీల్లోనే తిరుగుతున్నారని అన్నారు. దేశంలో అన్ని వస్తువుల ధరలు పెరిగి పట్టపగలే చుక్కలు చూస్తున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. రాముడు లీడర్ కాదు.. దేవుడని అన్నారు.

# లిక్కర్ కేసులో కవితకు రిమాండ్ పొడిగింపు

## 23 వరకు జ్యుడిషయల్ రిమాండ్ విధింపు

## విచారణకు సహకరించడం లేదన్న సిబిఐ

## బయట బిజెపి చెప్పిందే..సిబిఐ అడిగిందన్న కవిత

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. ఈ నెల 23 వరకు కవితకు రౌస్ అవెన్యూ జ్యుడీషియల్ కస్టడీ విధించింది. కోర్టులిక్కర్ స్కామ్ కేసులో కవితను మూడు రోజులు సీబీఐ కస్టడీకి అప్పగించారు. ఈ మూడు రోజుల కస్టడీ నేటితో ముగియడంతో.. ఆమెను రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా సీబీఐ తరఫు న్యాయవాదులు, కవిత తరఫున న్యాయవాదుల మధ్య వాదోపవాదనలు జరిగాయి. 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి ఇవ్వాలని సీబీఐ కోరింది. సాక్ష్యాలను కవిత ముందు పెట్టి విచారించామని.. విచారణకు ఆమె సహకరించలేదని సీబీఐ ఆరోపించింది. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. కవితను 9 రోజుల జ్యూడీషియల్ కస్టడీకి అప్పగించింది. దీని ప్రకారం.. కవిత ఏప్రిల్ 23వ తేదీ వరకు జ్యూడీషియల్ కస్టడీలో ఉండనున్నారు. కోర్టులోకి వెళ్లే ముందు కవిత జై తెలంగాణ నినాదం చేశారు. వాదనల అనంతరం కోర్టు నుంచి బయటకు వచ్చిన ఆమె.. మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తీవ్ర ఆరోపణలు చేశారు. ఇది సీబీఐ కస్టడీ కాదని.. బీజేపీ కస్టడీ అని ఆరోపించారు. బయట బీజేపీ వాళ్లు అడగిందే.. లోపల సీబీఐ అడుగుతోందన్నారు. రెండు నెలల నుంచి అడిగిన ప్రశ్నలే మళ్లీ మళ్లీ అడుగుతున్నారని, కొత్తగా ఏమీ లేదన్నారు కవిత. కాగా, కవిత ఏప్రిల్ 23వ తేదీ వరకు తీహార్ జైల్లో ఉండనున్నారు. శరత్ చంద్రారెడ్డి నుంచి తీసుకున్న రూ.14 కోట్ల వ్యవహారంపై కవితను ప్రశ్నించామని.. లేని భూమి ఉన్నట్టుగా చూపి అమ్మకానికి పాల్పడిన విషయంపై ఆమె ఎలాంటి సమాధానం ఇవ్వలేదన్నారు. ఉద్దేశపూర్వకంగా తప్పుదోవ పట్టించేలా కవిత సమాధానాలు చెప్పిందని చెప్పుకొచ్చారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి, గోరంట్ల బుచ్చిబాబు, శరత్ చంద్రారెడ్డి, విజయ్ నాయర్‌తో జరిగిన సమావేశాలపైనా ప్రశ్నించినట్లు తెలిపారు. అడిగిన ప్రశ్నలకు సూటిగా సరైన సమాధానాలు ఇవ్వకుండా తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్నారని వెల్లడించారు. ఆమె విచారణను, సాక్షులను ప్రభావితం చేయగలిగిన పలుకుబడి కలిగిన వ్యక్తి అని అన్నారు. కేసుకు సంబంధించిన ఆధారాలను ధ్వంసం చేయడంతో పాటు, చెరిపేసే అవకాశం ఉందన్నారు. కేసుకు సంబంధించి డిజిటల్ పరికరాలను, డాక్యుమెంట్లను పరిశీలించాల్సి ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో ఆమెకు 14 రోజుల పాటు జుడిషియల్ రిమాండ్ విధించాలని కోరుతున్నామని రిమాండ్ అప్లికేషన్‌లో సీబీఐ పేర్కొంది.

# సుప్రీంలోనూ కేజ్రీకి దక్కని ఊరట

## అరెస్ట్‌పై విచారణ 29కి వాయిదా

## సమాధానం ఇవ్వాలంటూ ఇడికి నోటీసులు

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులోనూ నిరాశే ఎదురైంది. కేజ్రీవాల్‌కు అత్యున్నత న్యాయస్థానంలోనూ ఊరట లభించలేదు. ఈడీ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ కేజ్రీవాల్ పిటిషన్ వేశారు. ఈ అరెస్ట్ ఛాలెంజ్ పిటిషన్‌ను ఏప్రిల్ 29న విచారిస్తానని జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం స్పష్టం చేసింది. అదే సమయంలో కేజ్రీవాల్ అరెస్ట్‌పై ఈడీకి నోటిసులు జారీ చేసింది సుప్రీం ధర్మాసనం. ఏప్రిల్ 24వ తేదీ లోపు సమాధానం చెప్పాలని ఈడీని ఆదేశించింది సుప్రీంకోర్టు. ఈ మేరకు పిటిషన్ దాఖలు చేయాలంది. ఈడీ అరెస్ట్, ట్రయిల్ కోర్టు కస్టడీని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో కేజీవ్రాల్ పిటిషన్ దాఖలు చేశారు. అంతకుముందు.. కూడా తన అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ రౌస్ అవెన్యూ కోర్టులో, ఢిల్లీ హైకోర్టులో సైతం పిటిషన్ దాఖలు చేశారు. అయితే, ఈ పిటిషన్‌ను రెండు కోర్టులు తిరస్కరించగా.. ఇప్పుడు సుప్రీంకోర్టు సైతం విచారణను తరువాత చేస్తానని చెప్పింది. దీంతో కేజీవ్రాల్ మరికొన్ని రోజులు జైల్లో ఉండక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఇదిలాఉంటే.. ఢిల్లీ లిక్కర్ కేసులో సీఎం కేజ్రివాల్‌కు ఏప్రిల్ 23వ తేదీ వరకు జ్యుడీషియల్ రిమాండ్‌ను పొడిగించింది రౌస్ అవెన్యూ కోర్టు. కేజీవ్రాల్ ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. దీంతో ఆయన్ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు అధికారులు హాజరుపరిచారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కి నోటీసులు జారీ చేసింది. అయితే కేజీవ్రాల్‌కు మధ్యంతర ఉపశమనం లభించలేదు. కేజీవ్రాల్ పిటిషన్‌పై తక్షణ విచారణకు జస్టిస్ సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం నిరాకరించింది. ఈ పిటిషన్‌పై విచారణను ఏప్రిల్ 29కి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. ఏప్రిల్ 24న నోటీసులపై సమాధానమిస్తామని ఇడి తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, ఎఎస్‌జి ఎస్.వి. రాజులు కోర్టుకు తెలిపారు. లిక్కర్ స్కామ్‌కి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజీవ్రాల్ అరెస్టును ఢిల్లీ హైకోర్టు సమర్థించింది. ఇడి అరెస్టు చట్టవ్యతిరేకం కాదని జస్టిస్ స్వర్ణకాంత పేర్కొన్నారు. దీంతో తన అరెస్టును సవాలు చేస్తూ కేజీవ్రాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. లిక్కర్ పాలసీ కేసులో మార్చి 21న ఇడి అధికారులు కేజీవ్రాల్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆయనకు 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించడంతో ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు. ఆ కస్టడీ కూడా నేటితో ముగియనుండటంతో కేజీవ్రాల్‌ను నేడు కోర్టులో హాజరుపర్చనున్నారు.

# నిజామాబాద్‌లో పసుపు బోర్డుకు కాంగ్రెస్ సిద్ధం...

నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :

నిజామాబాద్‌లో పసుపు బోర్డుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం డిచ్‌పల్లి మండలం ధర్మారం (బి) గ్రామంలోని రిటైర్డ్ ప్రొఫెసర్ విద్యాసాగర్ నివాసంలో అల్పాహారం చేసిన జీవన్ రెడ్డి అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ... బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్‌పై విరుచుకుపడ్డారు. ఐదు రోజుల్లో పసుపు బోర్డు తెస్తానని చెప్పిన అర్వింద్ ఐదు సంవత్సరాలు గడిచినా బోర్డ్ తేలేదని విమర్శించారు. రుణమాఫీ, పసుపు బోర్డ్, చెక్కర కర్మాగారం ఏర్పాటుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని అన్నారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నిజామాబాద్ రూరల్‌ను అభివృద్ధి చేయలేదని వ్యాఖ్యలు చేశారు. నిజామాబాద్ జిల్లాలో తెలంగాణ యూనివర్సిటీ, మెడికల్ కళాశాలను కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిందని తెలిపారు.

# ఆరు గ్యారెంటీలపై సమాధానం ఇవ్వండి

## రైతులకు ఇచ్చిన హామీల సంగతి ఏమయ్యింది

## బిజెపి రైతు దీక్షలో కిషన్ రెడ్డి ప్రశ్నలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

భారాస హయాంలో రైతులకు అన్నివిధాలుగా అన్యాయం జరిగిందని కేంద్ర మంత్రి, తెలంగాణ భాజపా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. హైదరాబాద్ బిజెపి కార్యాలయంలో నిర్వహించిన రైతు దీక్షలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్‌కు ఓటేస్తే మురికిలో వేసినట్టేనని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి రైతు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దీక్ష చేపట్టామన్నారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేయడంతో పాటు రైతు భరోసా, రైతు కూలీలకు రూ.12 వేలు, వరికి రూ.500 బోనస్, పంట నష్టపోయిన రైతులకు రూ.25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌కు ప్రస్తుతం లీడర్ లేదని, వాళ్ల కూటమికి టెంట్ లేదని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ వచ్చినా, సచ్చినా పోయేదేంలేదని ఆయన చురకలంటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీలతోపాటు మేనిఫెస్టో పేరుతో కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చినట్లు గుర్తు చేసిన ఆయన.. వెన్నుపోటు పొడవడమే ఇందిరమ్మ రాజ్యమా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకు ఎలాంటి కార్యాచరణ చేస్తారో చెప్పాలి. దళిత బంధు, గిరిజన బంధు పేరుతో కేసీఆర్ వెన్నుపోటు పొడిచారు. గత భారాస సర్కారు అడుగు జాడల్లోనే ప్రస్తుత ప్రభుత్వం నడుస్తోంది. రూ.2 లక్షల రుణ మాఫీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం దగా చేసింది. బ్యాంకులు అన్నదాతలకు కొత్త రుణాలు ఇచ్చే పరిస్థితి లేదు. దీంతో దళారుల వద్ద అధిక వడ్డీకి డబ్బులు తీసుకుని వ్యవసాయం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డికి ఢిల్లీకి వెళ్లడంలో ఉన్న శ్రద్ధ.. ధాన్యం కొనుగోలులో లేదు. ఎకరానికి రూ.15 వేలు రైతు భరోసా ఎప్పుడు ఇస్తారు? పాత గ్యారంటీలు పక్కన పెట్టి తుక్కుగూడలో కొత్త గ్యారంటీలు ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాహుల్ గాంధీ మరిచిపోయారా? వరికి రూ.500 బోనస్ ఒక్క రైతుకైనా ఇచ్చారా? కాంగ్రెస్ హయాంలో ఎరువులను బ్లాక్‌లో కొనేవారు. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక బ్లాక్ మార్కెట్‌కు అడ్డుకట్ట వేశారు. ప్రస్తుతం ప్రతి రైతుకు కావాల్సినంత యూరియా అందుబాటులో ఉంది' అని కిషన్‌రెడ్డి అన్నారు.

# ఆరు గ్యారెంటీల పేరుతో అరచేతిలో వైకుంఠం

## తులం బంగారం ఏమైందమ్మా ప్రియాంక గాంధీ..?

## రెండు లక్షల రుమాఫీ ఒక్కరికైనా అయిందా..?

## రేవంత్ రెడ్డి నీళ్లు రాకుండా అడ్డుకుంటున్నారు..

## ఎమ్మెల్యే హరీశ్‌రావు

కొడంగల్, అక్షిత ప్రతినిధి :

అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతో అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీపై సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే నిప్పులు చెరిగారు. ఆడ పిల్లల పెళ్లిళ్లకు ఇస్తామన్న తులం బంగారం హామీ ఏమైందంటూ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నిం చారు. కొడంగల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో హరీశ్ రావు పాల్గొని ప్రసంగించారు. అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పారు. మొదటి సంతకం ఆరు గ్యారెంటీల మీదనే చేస్తామన్నారు. అసెంబ్లీలో ఆ గ్యారెంటీలకు చట్టబద్ధత కూడా చేస్తామన్నారు. కానీ ఏది జరగలేదు. ఇదే కోస్గిలో ప్రియాంక గాంధీ వచ్చి ఏం మాట్లాడారు. అక్కాచెల్లెళ్ల పెళ్లిళ్లకు కేసీఆర్ ఇచ్చే లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పారు. రేవంత్ రెడ్డి ఇవ్వకపోతే తులం బంగారం ఇచ్చే జిమ్మేదార్ నాది అన్నారు. మరి ఏమైందమ్మా ప్రియాంక గాంధీ తులం బంగారం సంగతి..? ఇప్పుడు లగ్గాల సీజన్ నడుస్తోంది. మార్చి, ఏప్రిల్‌లో ఫుల్ లగ్గాలు అయినాయి. కొడంగల్‌లో ఎవరికన్న తులం బంగారం వచ్చిందా..? మరి ఇప్పుడు ఎన్నికల్లో ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారు. తులం బంగారం ఇస్తామన్న రేవంత్, ప్రియాంక ఎక్కడికి పోయారు..? ఇది మోసం కాదా..? అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

### రెండు లక్షల రుమాఫీ ఒక్కరికైనా అయిందా..?

రెండు లక్షల రుమాఫీ ఒక్కరికైనా అయిందా..? రుణమాఫీ అయినోళ్లంతా కాంగ్రెస్‌కు ఓటేయండి.. రుణమాఫీ కానోళ్లంతా కారు గుర్తుకు ఓటేయండి. వడ్లకు బోనస్ రూ. 500 అన్నాడు. కోస్గి మార్కెట్‌లో వడ్లు రూ. 2200 లకే అమ్ముడు పోతున్నాయి. బోనస్ 500 అన్నాడు.. మరి రూ. 2700లకు కొనాలి కదా..? ముచ్చట్లతో ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకుని మోసం చేస్తున్నారు. వ్యవసాయ పనులు ప్రారంభమయ్యే లోపే రైతుబంధు 15 వేలు ఇస్తామన్నాడు. పదిహేను వేలు ఎవరికైనా వచ్చాయా..? రైతులకు ఆరు ముచ్చట్లు చెప్పి ఒక్కటి కూడా అమలు చేయలేదు. రూ. 2 లక్షల రుణమాఫీ, బోనస్ 500, రైతుబంధు రూ. 15 వేలు, కౌలు రైతులకు రూ. 15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ. 12 వేలు, 24 గంటల కరెంట్ అన్ని మోసమే. ఒక్కటి కూడా అమలు చేయలేదు. మోసం చేసిన కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాల్సిన అసవరం ఉందని హరీశ్‌రావు అన్నారు.

### రేవంత్ రెడ్డి నీళ్లు రాకుండా అడ్డుకుంటున్నారు..

పాలమూరు ఎత్తిపోతల పథకంలో భాగమైన కరివెన ప్రాజెక్టు పూర్తయింది. అక్కడ్నుంచి కొడంగల్‌కు కాల్వలు తవ్వడానికి టెండర్లు పిలిచాం. గట్టిగ పని చేస్తే మూడు నుంచి ఆరు నెలల్లో పూర్తవుతాయి.ఆ కాల్వలు తవ్వితే లక్షా 30 వేల ఎకరాలకు నీళ్లు వస్తాయి. కానీ ఆ టెండర్లను రేవంత్ రెడ్డి రద్దు చేసి కాలయాపన చేస్తున్నారు. రేవంత్ రెడ్డి నీళ్లు రాకుండా అడ్డుకుంటున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# గత పదేళ్ల ఎన్డీయే పాలన ట్రైలర్ మాత్రమే.. ఇంకా చేయాల్సింది చాలా ఉంది : ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

దేశంలో గత పదేళ్ల ఎన్డీయే పాలనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆసక్తికర వ్యాఖల్యు చేశారు. ఈ పదేళ్ల పాలనలో చూసింది కేవలం ట్రైలర్ మాత్రమేనని అన్నారు. ఇంకా చేయాల్సింది ముందు ముందు చాలా ఉందన్నారు. సోమవారం కేరళ రాష్ట్రంలోని కున్నంకుళంలో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో ప్రధాని పాల్గొని మాట్లాడారు. కేరళతోపాటు దేశ ప్రగతికి చేయాల్సింది చాలా ఉందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. 'గత పదేళ్లలో జరిగింది కేవలం ట్రైలర్ మాత్రమే. కేరళ సహా భారత్ కోసం చేయాల్సింది ఇంకా చాలా ఉంది' అని అన్నారు. ఇక ఇదే సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాహుల్ పేరును ప్రస్తావించకుండా "కాంగ్రెస్ యువరాజు' తన కుటుంబ గౌరవాన్ని కాపాడుకోలేకపోయారు. యూపీలో తన కుటుంబానికి చెందిన స్థానాన్ని కాపాడుకోలేక మౌనంగా ఉన్నారు (ఏళ్ల తరబడి కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న అమేథీ లోక్‌సభ నియోజకవర్గాన్ని ఉద్దేశిస్తూ). అయితే, కేరళ ప్రజల ప్రయోజనాల కోసం గొంతెత్తని ఆయన ఓట్లు మాత్రం అడుగుతాడు' అంటూ రాహుల్‌పై ప్రధాని తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇక ఈ ఎన్నికల్లోనూ బీజేపీ కూటమిని ఆశీర్వదించాలని ఓటర్లను మోదీ అభ్యర్థించారు. ఈ సందర్భంగా బీజేపీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు.

# అగ్నిమాపక వారోత్సవాలు

## కరపత్రికను ఆవిష్కరించిన సైబరాబాద్ సీపీ

హైదరాబాద్,

అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రతిఒక్కరూ తగు జాగ్రత్తలు పాటించాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి అన్నారు. జాతీయ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అగ్నిమాపక సేవల శాఖ అధికారులు సోమవారం సైబరాబాద్ సీపీ ఆఫీసులో అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను, గోడప్రతులను సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్., ఆవిష్కరించారు. ఈ సందార్భంగా సీపీ మాట్లాడుతూ.. అగ్ని



భద్రతను నిర్ధారించండి దేశాభివృద్ధికి సహకరించండి' అనే థీమ్ తో ఈ ఏడాది అగ్నిమాపక వారోత్సవాలు జరుపుతున్నారన్నారు. ప్రమాదాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగిన వెంటనే అగ్నిమాపక శాఖ 101 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం రంగారెడ్డి డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఎస్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎక్కువగా వేసవిలో కిచెన్, గోడౌన్ లలో సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి తప్పనిసరిగా పట్ల అందరికీ అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యుత్ షార్ట్ సరక్యూట్, వంట గ్యాస్, ఎక్కువ వేడికి గురయ్యే వస్తువుల కారణంగా అగ్నిప్రమాదాలు జరుగుతాయన్నారు. హాస్పిటల్, స్కూల్స్, ఆఫీస్? లలో, మాల్స్, గోదాములు, కర్మాగారాలు తదితర చోట్లలో అగ్నిమాపక అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఎస్ శ్రీధర్ రెడ్డి, మాదాపూర్ అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ కె విజయ్ కుమార్, మాదాపూర్ ఆఫీసర్ టి జగన్మోహన్, మాదాపూర్ ఆఫీసర్ ఎంఏ ఫజల్ ,సిబ్బంది ఉన్నారు.

# క్రికెట్ బెట్టింగ్ స్థావరాలపై పోలీసుల దాడి

## ఇద్దరి అరెస్ట్..2కోట్లకు పైగా నగదు స్వాధీనం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఆన్ లైన్ బెట్టింగ్ స్థావరాలపై పోలీసులు దాడి చేశారు. సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు . శంషాబాద్, బాలానగర్, మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు సంయుక్తంగా చేసిన ఈ ఆపరేషన్‌లో భారీగా నగదు, అధునాతన పరికరాలు గుర్తించి సీజ్ చేశారు. క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్టు పక్కా సమాచారం రావడంతో రైడ్ చేయగా ఘటనా స్థలంలో 15 మందిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారివద్ద రూ. 2 కోట్ల 41 లక్షల నగదును గుర్తించి సీజ్ చేశారు. బెట్టింగ్ డబ్బులు మొత్తం 57 బ్యాంక్ ఖాతాల్లో డిపాజిట్ అవుతున్నట్టుగా గుర్తించారు. అకౌంట్లలో రూ. 2 కోట్లు ఉన్నట్లు గుర్తించి డబ్బు విత్ డ్రా కానివ్వకుండా ఖాతాలను ఫ్రీజ్ చేయించారు. మొత్తం రూ. 3.29 కోట్ల రూపాయల విలువ చేసే సొత్తు స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ఏ1గా నరసరావుపేటకు చెందిన రామాంజనేయులని చెప్పారు. బెట్టింగ్ నిర్వహణ కోసం అధునాతన పరికరాలు ఉపయోగించినట్టు గుర్తించామని తెలిపారు. ద్వారా నెల రోజుల్లో రూ.1.50 కోట్లు పెట్టుబడి పెట్టారని విచారణలో తెలిసిందని పోలీసులు తెలిపారు. ఈ మొత్తం ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని చెప్పారు. వారి వెనక ఎవరైనా ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు చేస్తామని సైబరాబాద్ పోలీసులు తెలిపారు.

# తనిఖీల్లో మొత్తం 4 వేల 650 కోట్ల స్వాధీనం

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

: భారత దేశ చరిత్రలోనే 2024 ఎన్నికలు అత్యంత ఖరీదైనవిగా ఈసీ లెక్కలు చెబుతున్నాయి.. దేశంలో ఇప్పటి వరకు ఫస్ట్ ఫేస్ పోలింగ్ ప్రారంభమే కాలేదు.. అప్పుడే అక్షరాల 4 వేల 650 కోట్ల రూపాయల విలువైన సొత్తును ఎన్నికల సంఘం స్వాధీనం చేసుకున్నది. ఎన్నికల సంఘం అధికారులకే షాకింగ్ గా ఉంది.. ఎందుకంటే.. 2019 ఎన్నికల్లో మొత్తం స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ 3 వేల 500 కోట్లుగానే ఉంది.. 2024లో మాత్రం ఇంకా పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాకముందే 4 వేల 650 కోట్ల విలువైన సొత్తు.. లెక్కాపత్రాలు లేకుండా దొరకటం అనేది దేశ రాజకీయాలను షాకింగ్ కు గురి చేస్తున్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికలు మార్చి 1 నుంచి ఏప్రిల్ 13 2024 వరకు లభ్యమైన డేటా 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాకముందే 4 వేల 650 కోట్ల విలువైన సొత్తు.. లెక్కాపత్రాలు లేకుండా దొరకటం అనేది దేశ వ్యాప్తంగా సంచలనంగా మారింది.

# రుణాల రికవరీ కోసం రైతులను ఇబ్బంది పెట్టవద్ద

## సిఎం ఆదేశాలతో మంత్రి తుమ్మల వినతి

హైదరాబాద్, రైతు భరోసా, పంటల బీమా, రుణ మాఫీ పథకం విధి విధానాలపై తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో ఈ అంశంపై చర్చించారు. పంట రుణాల రికవరీ కోసం రైతులను ఇబ్బందికి గురి చేయొద్దని బ్యాంకులకు, పరపతి సంఘాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. వానాకాలానికి సంబంధించి ఎరువులు, విత్తనాలను ముందుగా సిద్ధం చేసుకోవాలని అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశాలు జారీ చేశారు. మార్కెట్ యార్డుకు తీసుకొచ్చే ధాన్యానికి గిట్టుబాటు ధర అందించేలా చర్యలు చేపట్టాలని మార్కెటింగ్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. పండ్ల పక్వం కోసం కార్బైడ్ ఉపయోగించే వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# వివిసి ట్రస్ట్ సేవలు అభినందనీయం

## -మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## -ఖమ్మం నగరానికి రెండు వైకుంఠ రథాలు నాలుగు వాటర్ ట్యాంకర్లు అందజేత








**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

వివిసి ట్రస్ట్ సేవలు అభినందనీయమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.నిన్న ఖమ్మం వివిసి గార్డెన్ లో వెంకటరమణ ఆటోమొబైల్స్ ఫౌండర్ వంకాయలపాటి వీరయ్య చౌదరి 25 వ వర్ధంతి ఘనంగా జరిగినది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వీరయ్య చౌదరి మొదటి నుంచి కాంగ్రెస్ వాది అపరమేధావి అని కొనియాడారు.ఆయనతో నాకు మంచి అనుబంధం ఉన్నదని అయన సలహాలు సూచనలు కొరకు ఆయనను సంప్రదించే వాడినని అన్నారు.అయన స్థాపించిన ఈ వివిసి సంస్థలు తెలంగాణ వ్యాప్తముగా విస్తరించి ఉన్నాయని ముఖ్యంగా అయన పుట్టిన గడ్డ ఈ ఖమ్మం గడ్డ నాకు కూడా ఈ ఖమ్మం గడ్డ నా అడ్డా అని అన్నారు.వీరయ్య చౌదరీ స్థాపించిన ఈ వివిసి సంస్థ ను ఈ వివిసి రాజా మరింత విస్తరించి వాళ్ళ నాన్న పేరుతో వివిసి ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవ కార్యక్రమాలు చేయడం అభినందనీయం అని అన్నారు.నా చేతుల మీదుగా ఈ వివిసి ట్రస్ట్ ఉచిత మంచినీరు ను ట్యాంకర్ల ద్వారా పంపిణి కి శ్రీకారం చుట్టడం ఆనందముగా ఉన్నదని అన్నారు.అందునా ఈ వేసవి లో తాగు నీటి కి చాలా ఇబ్బందిగా ఉన్నదని వర్షాలు రాక గ్రౌండ్ లెవల్ నీరు తగ్గటం వల్ల ఈ మధ్యనే పాలేరు కు సాగర్ జలాలతో నింపటం జరిగినది అన్నారు. నీటి పొదుపుగా వాడితే నీరు ను మనం సృష్టించినట్లే అని అన్నారు. ఈ మధ్యనే బెంగూళూరు డిప్యూటీ సీఎం ఇంటికే నీటి సరఫరా లేక ఇబ్బంది ఐనది అని అన్నారు. ప్లాస్టిక్ వాడకం సెల్ఫ్ కంట్రోల్ తో మనమే నిషేధించాలి అని అన్నారు.మంచి ఉద్దేశం తో వివిసి రాజా ఈ వివిసి ట్రస్ట్ ద్వారా అయన చేసే సేవలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతూన్నాయని అలాగే ఇక ముందు ముందు ఈ వివిసి ట్రస్ట్ సేవలు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మరింత చేరువ కావాలని వారికీ నా వంతుగా ఎలాంటి సహాయాన్నైనా చేస్తానని అన్నారు.మరోక ముఖ్య అతిధి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ వివిసి సంస్థ వ్యవస్థాపకులు వంకాయలపాటి వీరయ్య చౌదరి పుట్టింది నా నియోజకవర్గం నాగులవంచ గ్రామం అని ఆ గ్రామానికి వివిసి ట్రస్ట్ ద్వారా అన్ని ముఖ్యమైన సదుపాయాలు నా చేతుల మీదుగా వారి వివిసి ట్రస్ట్ ద్వారా అందించడం జరిగినది అన్నారు.నాగులవంచ పంచాయతీకి వైకుంఠ రథం ఫ్రీజర్ నాగులవంచ ముఖ్య కూడళ్లలో సిసి కెమెరాలు ఇలా చాల ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా వివిసి ట్రస్ట్ చైర్మన్ వంకాయలపాటి రాజేంద్ర ప్రసాద్ (వివిసి రాజా ) మాట్లాడుతూ మా నాన్న స్థాపించిన ఈ వివిసి గ్రూప్ తెలంగాణ వ్యాప్తంగా మొదటి స్థానంలో ఉన్నాదని అయన ఆశయాలకు అనుగుణంగా సంస్థను ముందుకు తీసుకువెళుతున్నామని అందుకు సహకరించిన ఉద్యోగులకు మా వివిసి కస్టమర్ లకు ఎంతో రుణపడి ఉంటామని అన్నారు.ప్రజల సేవ కొరకు వివిసి ఫ్యామిలీ ఎప్పుడు ముందు ఉంటుందని నాగులవంచ గ్రామములో గ్రామ పంచాయతీకి ఉచితంగా వైకుంఠరథం ఫ్రీజర్ బాక్స్ గ్రామంలో ముఖ్య కూడళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని అన్నారు. నాగులవంచ హైస్కూల్ లో వంకాయలపాటి రామయ్య భోజనశాల నిర్మించి ఇవ్వటం జరిగినది అని అన్నారు.మినరల్ వాటర్ ప్లాంట్ ను నామ మాత్ర మైంటెనెన్స్ ఛార్జ్ తో నాగులవంచ గ్రామానికి ఇచ్చామని అన్నారు.ఈ వేసవిలో మంచినీటి ఎద్దడి ఎక్కువ ఉన్నదని గమనించి మా వివిసి ట్రస్ట్ ద్వారా ఖమ్మం లో సుమారు 15 లక్షల వ్యయంతో ఐదు ట్యాంకర్లు ద్వారా ఉచిత మంచినీరుని మా వివిసి ట్రస్ట్ ట్యాంకర్లు ద్వారా పంపిణి మొదలు పెట్టామని దీనికి ఒక టోల్ ఫ్రీ నెంబరు ఇస్తామని మంత్రి చెప్పినట్లు డిపార్ట్మెంట్ మరియు ప్రభుత్వ సహకారముతో ఎక్కడ అవసరం ఉంటె అక్కడ సరఫరా చేస్తామని అన్నారు. అలాగే ఈ ఉచిత నీరు పథకం ను ముందు ముందు జిల్లా వ్యాప్తంగా విస్తరిస్తామని జిల్లా ప్రజలకు అందుబాటులో మా వివిసి ట్రస్ట్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది అని అన్నారు.ఖమ్మం మెడికల్ కాలేజీ కి ఒక అంబులెన్సు కలెక్టర్ చేతులమీదుగా ఇవ్వడం జరిగిందని అప్పుడు ఇచ్చిన హామీ మేరకు ఆ అంబులెన్సుకు సుమారు ఒక లక్ష యాభై వేల రూపాయలతో వెంటిలేటర్ ను డిప్యూటీ సీఎం భట్టి చేతులమీదుగా మెడికల్ కాలేజీ కి ఇస్తున్నాం అని అన్నారు.ప్రతి మండలానికి ఒక వైకుంఠ రథం ఇవ్వడానికి మా వివిసి ట్రస్ట్ సిద్ధంగా ఉన్నదని ఇప్పటికే కొన్నిచోట్ల ఇచ్చామని మరియు ఇప్పుడు మంత్రి తుమ్మల డిప్యూటీ సీఎం భట్టి చేతుల మీదుగా సుమారు 20 లక్షల వ్యయంతో ఖమ్మం మున్సిపాలిటీ కి ఒక వైకుంఠ రథం కొత్తగూడెం మున్సిపాలిటీకి ఒక వైకుంఠ రథం మా వివిసి ట్రస్ట్ ద్వారా ఇస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పాల్గొన్నారు.

# గోవింద రాజుల స్వామి బ్రహ్మోత్సవాలు పోస్టర్ ఆవిష్కరణ



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ లోని శ్రీ గోవిందరాజుల (గుట్ట) దేవస్థానం లో శ్రీ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలుఈనెల 13 నుంచి 30 వరకు జరగనున్నాయని తెలిపిన తెలంగాణ రాష్ట్ర అర్చకుల సంఘం అధ్యక్షుడు గంగు ఉపేంద్ర శర్మ.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోడపత్రికను ఆవిష్కరించిన ఆలయ కమిటీ, స్థానిక కార్పొరేటర్, ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

# బాబా సాహెబ్ డా,అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించిన సేవా స్వచ్ఛంద సంస్థ



**వరంగల్, అక్షిత బ్యూరో:**

సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలను నిర్వహించారు. అందులో భాగంగా బోన్ మారో బయాప్సీ వ్యాధితో బాధపడుతున్న చిన్నారి రింకు కి ఇరవై ఐదు వేల రూపాయలు చెక్కు తన తండ్రి కరుణాకర్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు సంస్థ ప్రదాన కార్యదర్శి అయిత ఉషాభాస్కర్ తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సామాజిక వేత్త డాక్టర్ పాలడుగుల సురేందర్ మాట్లాడుతూ బడుగు బలహీన అట్టడుగు వర్గాల ఎదుగుదల కోసం సమాజంలో ఉన్న అసమానతలు తొలగించేందుకు అంబేద్కర్ ఎంతగానో కృషి చేసారని ప్రస్తుత యువత కూడా అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకుని వారి ఆశయ సాధన కోసం తమ వంతు బాధ్యతలను వ్యవహరించాలని అన్నారు.కార్యక్రమంలో వైద్య ఖర్చుల కొరకు ఆర్థిక సహాయాన్ని అందించిన ప్రతి ఒక్క దాతలకు సంస్థ వ్యవస్థాపకుడు జూపాక రత్న ప్రణయ్ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో అధ్యక్షుడు కుమ్మరి బాబురాజ్ కోశాధికారి దూలం సందీప్, సభ్యులు అల్లం నాగరాజా రెడ్డి,ప్రదీప్, పవన్, భరత్ సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

# బచ్చన్నపేటలో ఘనంగా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రావు ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించడం



జరిగింది ఈ కార్యక్రమానికి ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు కంత్రి సత్తయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , గొప్ప ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్తగా అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసిన మహా గొప్ప నేతగా కేంద్ర న్యాయశాఖ మంత్రిగా , భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నను ఇతనికి మరణాంతరం ప్రకటించింది. భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన మహాదీ శాలి దళితుల హక్కుల కోసం పోరాడి, సామాజిక ఉద్యమాల్లోనూ అంబేద్కర్ కీలకపాత్ర పోషించారు అణగారిన వర్గాల కోసం తన కుటుంబాన్ని సైతం లెక్కచేయకుండా అంటరాని తనం పై శతాబ్దాలనాటి వివక్ష మరి అణిచివేతకు వ్యతిరేకంగా పోరాడారు అని అన్నారు ఈ కార్యక్ర మంలో అల్వాలఎల్లయ్య, పైసా రాజశేఖర్ , అల్వాల రాజు, నల్లగొని బాలకిషన్ గౌడ్, అఖిల్ మాల , అల్వాల రమేష్, తమ్మడి మహేందర్, క్రాంతి కుమార్, కిష్టయ్య, కర్రి రాజు, కర్రె నరేష్, కర్రె శ్రీనివాస్, అల్వాల అజయ్, అబ్బ సాయిలు, నర్సింగ శివకుమార్, స్టాలిన్, లక్ష్మణ్, ప్రవీణ్, ఇరుగు మహేందర్, చెరుకూరు శ్రీనివాస్, అల్వాల ఉప్పలయ్య, కళ్లెం రమేష్, శ్రీకాంత్, కార్తీక్,తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో ప్రమాదపుటంచున ప్రజాస్వామ్యం

**వరంగల్, అక్షిత బ్యూరో:**



బిజెపి మోడీ పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదం అంచున నిలిచిందని భారత రాజ్యాంగ పరిరక్షించి దేశాన్ని కాపాడడానికి క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్యపరిచేందుకు కమ్యూనిస్టు వామపక్ష శక్తులు ఐక్యంగా ముందుకు సాగాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి సిపిఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య మాస్ లైన్ రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు కే గోవర్ధన్ సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న పిలుపునిచ్చారు. వామపక్ష కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలు-మతోన్మాదం అనే అంశంపై జిల్లా సదస్సు ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ సిపిఎం జిల్లా నాయకుడు సింగారపు బాబు న్యూ డెమోక్రసీ మాస్ లైన్ ఆర్ఎస్పి బాధ్యులు చిర్ర సూరి గంగుల దయాకర్ వల్లందాస్ కుమార్ సిపిఐ (ఎంఎల్) ఈర్ల పైడి అధ్యక్ష వర్గంగా వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్ ఆవరణలో జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వామపక్ష పార్టీల రాష్ట్ర నాయకులు ఈకార్యక్రమంలో వామపక్ష పార్టీల జిల్లా నాయకులు గోనె కుమారస్వామి కుసుంబ బాబురావు రాచర్ల బాలరాజు మంద రవి ఈసంపల్లి బాబు కౌఢగాని శివాజీ సుదమల్ల భాస్కర్ మాస్ సావిత్రి నలిగంటి రత్నమాల కనకం సంధ్య నున్న అప్పారావు బండి కోటేశ్వరరావు ఎండి బషీర్ కుమారస్వామి నాగిల్లి కొమురయ్య కన్నం వెంకన్న దర్గయ్య గోవర్ధన్ రాజు ఐతం నాగేష్ పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ నియోజకవర్గం మహిళల ఆత్మీయ సమ్మేళనం

## ముఖ్య అతిథులుగా జయ చంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీమతి కమల సుధీర్ రెడ్డి మరియు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి:**

మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో భారాస పార్టీ ఎల్.బి.నగర్ నియోజకవర్గ మహిళల ఆత్మీయ సమావేశం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మరియు జయ చంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ శ్రీమతి .కమల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ మహిళ కార్యకర్తల సమావేశం ఏం.ఈ.రెడ్డి .గార్డెన్స్ నందు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి పార్లమెంట్ భారస పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి శ్రీమతి. రాగిడి రజిని రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనమంతా కలిసికట్టుగా పనిచేసిన రాగిడి లక్ష్మారెడ్డి ని గెలుపించుకుందాం. డిసెంబర్ 9 నాడు 2 లక్షల రుణం తెచ్చుకోమన్నాడు .మరి ఇప్పటికి 4 నెలలు గడిచిన 2 లక్షల రుణమాఫీ లేదు .రుణమాఫీ చేసి ఓటు అడుగు.మా ఆడబిడ్డలకు రూ.2500 ఇస్తా అన్నావ్ .ఇచ్చినంకనే ఓటు అడుగు. ముసళ్లోళ్లకు నాలుగు వేలు ఇస్తా అన్నావ్. 4 వేలు ఇచ్చినంకనే మాట్లాడు. రైతులకు రైతు భరోసా ఇస్తా అన్నావ్. ఇచ్చినంకనే ఓటు అడుగు. కాంగ్రెస్ రాగానే మళ్లీ కరెంట్ కోతలు మొదలైనయ్. నీళ్ల కష్టాలు మొదలైనయ్. ప్రజలు కాంగ్రెస్ ను గెలిపిస్తే కచ్చితంగా అన్ని పథకాలు పోతయ్ .అలాగే గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే ఇస్తామని చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేశారని అన్నారు. ఇప్పుడు ప్రజలు పడుతున్న కష్టాలు గాలికొదిలేయడం జరిగింది అని అన్నారు .మోడీ వచ్చిన తర్వాత అన్ని ధరలు ప్రియం చేసిండు .మోడీ ప్రియమైన ప్రధాని కాదు. పిరమైన ప్రధాని.4 వందల సిలిండర్ ను 12 వందల రూపాయలు చేసిండు. కావున వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని సీనియర్ మహిళలు, నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్ల మహి ళా అధ్యక్షురాళ్లు ,పలు డివిజన్ల కమిటీ మహిళా సభ్యులు,మహిళా కార్యకర్తలు ,మహిళలు పాల్గొన్నారు.



# ఖమ్మంలో ఘనంగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ద్వీతీయ వార్షికోత్సవం వేడుకలు

## -ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి తుమ్మల





**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ద్వీతీయ వార్షికోత్సవం వేడుకలు ఎస్ ఆర్ అండ్ బిజిఎన్ ఆర్ డిగ్రి కాలేజ్ గ్రౌండ్లో పాఠశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి- వనిత ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిధిగా హాజరైనారు.ఈ సం దర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ రెండు సంవత్సరాల్లోనే ఢిల్లీ పబ్లిక్ స్కూల్ స్థాపన మొదటి సంవత్సరంలో 500 మంది విధ్యార్దులు రెండవ సంవత్సరంలో 600 పైగా చదవటం మంచి పరిణామం అన్నారు.నాణ్యమైన విధ్యను అందించి మంచి పేరు సాదించాలని ఆకాంక్షించారు.విధ్యతో పాటు సహాపాఠ్య కార్యక్రమాలు ఏర్పాటు చేసి విధ్యార్ధులను తీర్చిదిద్దాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రుల పాల్గొన్నారు.

# తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ లో తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన పలు కాలనీ లానీలలో గల అంబెద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతారాజు లాలయ్య, తెలంగాణ సంక్షేమ సంఘ%శీ% నాయకులు కడ్తాల విజయలక్ష్మి, వై.వి రమణ, బీజేపీ నాయకులు మాణిక్ రావు,నాగేశ్వర్ గౌడ్, పత్తి బాషా శివ,మంద స్వామి, లక్ష్మణ్ ముదిరాజ్, ఈశ్వర్, కృష్ణ, మహేష్, రాజు, వెంకట్ స్వామి, యూత్ నాయకులు, కాలనివాసులు, తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొని విజవంతం చేయడం జరిగింది.



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

సంపాదకీయం...

# ఐక్యతే ఆయుధం

'మతం వేరైతేను యేమోయ్ ?/ మనసులొక్కటై మనుషులుంటే/ జాతి యన్నది లేచి పెరిగీ/ లోకమున రాణించునోయ్' అంటారు గురజాడ. మనం నిశితంగా పరిశీలిస్తే ప్రతి మతం వారికీ ఒక ప్రత్యేక జీవన విధానం ఉంటుంది. కట్టు, బొట్టు, జుట్టు, ఆరాధనా పద్ధతుల్లో వైవిధ్యం ఉంటుంది. వివిధ మతాలను అనుసరించే వారిలో తమ మతంపై ఎంత అభిమానం ఉన్నప్పటికీ వారిలో పరమత సహనం కూడా ఉంటుంది. 'ఒక జాతి సమైక్యతకు ఒకే ఆరాధనా విధానం వుండాలన్నది నియంతృత్వ మతాలు, సిద్ధాంతాల పూనకం. భారతీయులంగా మేము



ప్రజాస్వామ్యులం. ఎవరి ఇచ్ఛవచ్చిన దేవుణ్ణి వాళ్లు ఆరాధిస్తారు. అయినా మాది ఒకే భారతజాతి' అంటాడు దాశరథి రంగాచార్య 'ఋగ్వేద సంహిత'లో. దీనికి గాంధీజీయే పెద్ద ఉదాహరణ. ఆయనకు హిందూమతంపై ఎంత గాఢాభిమానం ఉందో అంతే పరమత సహనమూ ఉంది. కోట్లాది మంది భారతీయుల్లో మతాభిమానంతో బాటు పరమత సహనం కూడా వుంటుంది. కనుకనే 'భారతదేశం నా మాతృభూమి/ భారతీయులందరూ నా సహోదరులు/ నేను నా దేశమును ప్రేమించుచున్నాను/ సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం' అని ప్రతిజ్ఞ చేస్తుంటాం.

భారతీయులలో పరమత సహనానికి ఇదొక సంకేతం. ప్రపంచానికి ఇదొక సందేశం. మతానికి రాజకీయాలను జోడించడంతో, మతతత్వంగా%ొ% మట్టికాళ్ల మహారాక్షసిగా మారింది. బిజెపి అధికారంలోకి వచ్చిన ఈ పదేళ్ల కాలంలో మత విద్వేషాన్ని ఒక పథకం ప్రకారం ముందుకు తెచ్చింది.

'రాజ్యాంగంలో పొందుపరిచిన లౌకిక విలువలకు తిలోదకాలిస్తూ మోడీ సర్కారు అనుసరిస్తున్న విధానాల వల్ల భారత ప్రజాస్వామ్యానికి పెను ముప్పు తలెత్తనుందని 'ది ఎకనమిస్ట్' మ్యాగజైన్ హెచ్చరించింది. సహనశీల, భిన్న మతాలకు నిలయమైన భారత్‌ను హిందూ దేశంగా మార్చడానికి ప్రధాని మోడీ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని 'ది ఎకనమిస్ట్' వ్యాఖ్యానించడం గమనార్హం. హిందూ మతం నుంచి ఎవరైనా బౌద్ధ, జైన, సిక్కు మతాల్లోకి మారాలనుకుంటే ముందస్తు అనుమతి తప్పనిసరి–అంటూ తాజాగా గుజరాత్ బిజెపి ప్రభుత్వం హుకుం జారీ చేసింది. ఎకనమిస్ట్ హెచ్చరిక నూటికి నూరుపాళ్లు నిజమేనని బిజెపి చర్య రుజువు చేస్తోంది. దేశ ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన మత స్వేచ్ఛలో రాజ్యం జోక్యం చేసుకోవడం అంటే రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే. మతం పేరు మీద పౌరసత్వం ఇవ్వడం నుంచి, అనేక మతోన్మాద చర్యల్ని నిరసిస్తున్న వారినందరినీ దేశద్రోహులుగా చిత్రించడం వరకు అనేక ప్రమాదకర చర్యలు దేశాన్ని ముంచెత్తుతున్నాయి. 'హిందూ రాజ్యమనేది అస్థిత్వంలోకి వస్తే ఈ దేశానికి కచ్చితంగా అదో పెద్ద విపత్తుగా తయారవుతుంది. హిందువులు ఎన్ని మాటలు చెప్పినా–హిందూయిజమనేది స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలకు పెద్ద గొడ్డలిపెట్టు. ప్రజాస్వామ్యానికి, హిందూయిజానికి అస్సలు పొసగదు. కాబట్టి ఎట్టి పరిస్థితులల్లోనూ హిందూ రాజ్యాన్ని ఏర్పడకుండా చూడాల్సిందే' అంటారు అంబేద్కర్. దేశంలో 80 శాతంగా వున్న హిందువులకు తానే రక్షకుడినని, మరోదఫా ఎన్నికల్లో గెలవడానికి బిజెపి అనుసరిస్తున్న విధానాలు ఆందోళనకరంగా వున్నాయి. ఈ మతోన్మాద పోకడలు లౌకిక వ్యవస్థకు తూట్లు పొడిచేవిగానూ, దేశ విచ్ఛిన్నానికి దారితీసేవిగానూ వున్నాయి. 'ప్రజల మధ్య అంతర్గత విభజన వల్ల రాజ్యాలే నాశనమయ్యాయి. అందుకే ప్రజల మధ్య ఐక్యత, సత్సంబంధాలు సాధించేందుకు ప్రతి రాజ్యమూ నిరంతరం ప్రయత్నిస్తుండాలి' అంటాడు మహాభారతంలో వ్యాసుడు. దీనికి ఐక్యతే ఆయుధం. ఇది ఏ ఒక్క మతానికో సంబంధించిన అంశం కాదు. మొత్తం దేశ ప్రజలకు, లౌకికవాద మనుగడకు సంబంధించినది. 'భారత సంస్కృతి సూర్యునిలాంటిది. దానికి గ్రహణం పడుతుంటుంది. ఇది తాత్కాలికమే! గ్రహణాన్ని వదిలించే మహామహులు అవతరిస్తుంటారు' అంటారు దాశరథి. దేశ ప్రజలంతా ఐక్యంగా దీన్ని ఎదుర్కోవాలి. రాజ్యాంగం పౌరులకు ప్రసాదించిన హక్కులను పరిరక్షించుకోవాలి.

# భారత్‌లోకి ఎలన్ మస్క్ ఇంటర్నెట్ కంపెనీ..!




న్యూఢిల్లీ :

ఎలన్ మస్క్‌కు చెందిన శాటిలైట్ ఇంటర్నెట్ సేవల సంస్థ స్టార్‌లింక్ భారత్‌లో ప్రవేశానికి ప్రయత్నిస్తోందని సమాచారం. టెస్లా కంపెనీ ప్రవేశానికి అనుకూలంగా ఇటీవల కేంద్రం విద్యుత్ వాహనాల పాలసీని రూపొందించిన విషయం తెలిసిందే. ఇక్కడ ప్లాంట్ పెట్టడానికి టెస్లా అధినేత ఎలన్ మస్క్ ఏప్రిల్ 21న భారత్‌కు రానున్నారు. టెస్లా ప్లాంట్ సహా స్టార్‌లింక్ అంశమై అధికారులతో చర్చించనున్నారు. శాటిలైట్ ఇంటర్నెట్ యూనిట్‌కు సంబంధించి లైసెన్స్ ప్రక్రియ ఇప్పటికే టెలికమ్యూనికేషన్స్ విభాగం(డిఒటి) పరిశీలనలో ఉంది. ఇటీవల శాటిలైట్ కమ్యూనికేషన్ సేవల కోసం లెటర్ ఆఫ్ ఇంటెంట్ (ఎల్ఒఐ), ట్రయల్ స్పెక్ట్రమ్‌పై పని చేసేందుకు డిఒటి అనుమతులు కూడా ఇచ్చింది. స్టార్‌లింక్‌కు అనుమతులిస్తే.. ఎయిర్‌టెల్, జియోకు గట్టి పోటీ ఎదురు కానుంది. ప్రముఖ ఇ–కామర్స్ సంస్థ అమెజాన్ సైతం శాటిలైట్ ఇంటర్నెట్ సేవల కోసం దరఖాస్తు చేసుకుంది.

# బోర్నవీటా హెల్త్‌డ్రింక్ కాదు..!

## కేంద్రం కీలక ప్రకటన

న్యూఢిల్లీ :

బోర్నవీటాను తయారు చేస్తున్న మోండెలెజ్ ఇండియా ఫుడ్స్‌కు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ భారీ షాక్ ఇచ్చింది. బోర్నవీటా హెల్త్ డ్రింక్ కాదని స్పష్టం చేసింది. ఈ విషయమై ఆ సంస్థ సహా, ఇ కామర్స్ కంపెనీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. బోర్నవిటా సహా ఇతర పానియాలను హెల్త్ డ్రింక్స్' కేటగిరీ నుంచి తొలగించాలని ఇకామర్స్ వేదికలకు కేంద్రం ఏప్రిల్ 10న జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. పిల్లల హక్కుల పరిరక్షణ చట్టాం 2005 సెక్షన్ 3 ప్రకారం దేశంలోని ఆహార చట్టాలలో 'హెల్త్ డ్రింక్' అని ఎక్కుడా వినియోగించకూడదని రెగ్యూలేటరీ బాడీ తెలిపింది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టం 2006లో హెల్త్ డ్రింక్ అని దేన్నీ నిర్వచించలేదు. ఈ క్రమంలోనే బోర్నవీటా సహా అన్ని పానియాలను హెల్త్ డ్రింక్స్ కేటగిరీ నుంచి తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఐ)కి సమర్పించిన నియమాలు, నిబంధనల్లో బోర్నవీటాను హెల్త్ డ్రింక్‌గా నమోదు చేసినట్లు వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇకపై హెల్త్ డ్రింక్ పేరుతో అమ్మకాలు నిర్వహిస్తే సదరు కంపెనీలపై చర్యలుంటాయని తెలిపింది.

# హెచ్‌పి నుంచి కొత్త ఎఐ ల్యాప్‌టాప్‌లు




హైదరాబాద్ :

ప్రముఖ కంప్యూటర్ల తయారీదారు హెచ్‌పి కొత్తగా కృత్రిమ మేథా (ఎఐ)తో కూడిన ల్యాప్‌టాప్‌లను విడుదల చేసింది. శనివారం హైదరాబాద్‌లో ఒమెన్ ట్రాన్సెండ్14, హెచ్‌పి ఎన్వీ ఎక్స్360 14 మోడళ్లను హెచ్‌పి ఇండియా కన్సూమర్ అండ్ గేమింగ్ పిసి హెడ్ గణేష్ టి ఆవిష్కరించారు. వీటి ధరలను వరుసగా రూ.1,74,999, రూ.99,999గా నిర్ణయించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ల్యాప్‌టాప్‌లు మరింత వేగంగా, సమర్థంగా పనిచేయడానికి వాటిలో ఎఐ ఫీచర్లను జోడించామన్నారు. హెచ్‌పి ఎన్‌పియు ఫీచర్‌తో ఇవి వేగంగా, సమర్థంగా పనిచేస్తూ వినియోగదారుల అవసరాలను తీరుస్తాయన్నారు. ఒమెన్ ట్రాన్సెండ్14 విండోస్ 11 హోం ఆపరేటింగ్ సిస్టమ్, ఇంటెల్ కోర్ అల్ట్రా 9 ప్రాసెసర్, 14 అంగుళాల డిస్‌ప్లే, 11.5 గంటల బ్యాటరీ బ్యాకప్, ఎన్‌వీడియా జిఇఫోర్స్ ఆర్‌టిఎక్స్ 4060 గ్రాఫిక్‌కార్డుతో లభిస్తుందన్నారు. హెచ్‌పి ఎన్వీఎక్స్ 360 14 4జిబి గ్రాఫిక్ మెమరీ కెపాసిటీ, ఇంటెల్ 7 ప్రాసెసర్, 1టిబి ఎస్ఎస్‌డి, 16 జిబి ర్యామ్‌తో అందుబాటులోకి తెచ్చామన్నారు.

# భారత రియాల్టీపై విదేశీ ఇన్వెస్టర్ల అనాసక్తి

## పెట్టుబడుల్లో 55 శాతం పతనం

## వెస్టియన్ రిపోర్ట్

న్యూఢిల్లీ :

భారత రియల్ ఎస్టేట్ రంగంపై విదేశీ ఇన్వెస్టర్లు అనాసక్తిగా ఉన్నారు. ఈ రంగంలో ప్రస్తుత ఏడాది జనవరి నుంచి మార్చి కాలంలో 55 శాతం పతనంతో 552 మిలియన్ డాలర్ల (రూ.4600 కోట్లు)పెట్టుబడులు మాత్రమే పెట్టారని గ్లోబల్ ప్రాపర్టీ కన్సల్టెంట్ వెస్టియన్ ఓ రిపోర్ట్‌లో తెలిపింది. 2023 ఇదే త్రైమాసికంలో 1.23 బిలియన్ డాలర్ల (రూ.10వేల కోట్లు) పెట్టుబడులు నమోదయ్యాయి. 2024 మార్చి త్రైమాసికంలో స్టాక్ మార్కెట్లలో ఈ విభాగంలో ఏకంగా 99 శాతం పతనంతో 11 మిలియన్ డాలర్ల పెట్టుబడులు చోటు చేసుకున్నాయి. ఈ విభాగంలో గతేడాది ఇదే త్రైమాసికంలో 791.4 మిలియన్ డాలర్ల విదేశీ నిధులు నమోదయ్యాయి. మరోవైపు గత జనవర్లి మార్చితో ముగిసిన త్రైమాసికంలో దేశీయ ఇన్వెస్టర్లు రియాల్టీ సూచీల్లో 21 శాతం వృద్ధితో 541.1 మిలియన్ల పెట్టుబడులు పెట్టారు. అంతర్జాతీయంగా సూక్ష్మ ఆర్థిక పరిస్థితులు, భౌగోళిక ఆందోళనలు, అనిశ్చితి నేపథ్యంలో విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడుల అంశంలో అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని వెస్టియన్ సిఇఒ శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. గడిచిన మార్చి త్రైమాసికంలో వాణిజ్య ఆస్తులపై అత్యధికంగా 231.6 మిలియన్ల పెట్టుబడులు పెట్టారు. గతేడాది ఇదే సమయంలో ఏకంగా 484.8మిలియన్ల పెట్టుబడులు నమోదయ్యాయి.



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

బిజినెస్..

# ఎఫ్‌డిలపై శ్రీరామ్ ఫైనాన్స్ వడ్డీ రేట్ల పెంపు

SHRIRAM Finance

హైదరాబాద్ :

వివిధ కాలపరిమితుల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరించినట్లు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ తెలిపింది. పలు ఎఫ్‌డిలపై 0.05 శాతం నుంచి 0.20 శాతం వరకు వడ్డీ రేట్లను పెంచినట్లు పేర్కొంది. డిపాజిట్, రెన్యువల్ సమయంలో 60 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పెట్టుబడిదారులు సంవత్సరానికి 0.50 శాతం అదనపు వడ్డీని పొందుతారని తెలిపింది. మహిళా పెట్టుబడిదారులకు ఏడాదికి 0.10 శాతం అదనపు వడ్డీని అందిస్తున్నట్లు పేర్కొంది. ఎఫ్‌డిలపై గరిష్టంగా 9.40 శాతం గరిష్ట వడ్డీ పొందవచ్చని తెలిపింది.

# గ్రాన్యూల్స్ విశాఖ యూనిట్‌లో ఎఫ్‌డిఎ తనిఖీలు

హైదరాబాద్ :

ప్రముఖ ఔషధ ఉత్పత్తుల కంపెనీ గ్రాన్యూల్స్ ఇండియాకు చెందిన విశాఖపట్నం అనకాపల్లిలోని యూనిట్‌లో అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (యుఎస్ ఎఫ్‌డిఎ) తనిఖీలు పూర్తి చేసింది. ఏప్రిల్ 8 నుంచి 12వ తేదీ మధ్య విజయవంతంగా తనిఖీలు పూర్తి చేసిందని గ్రాన్యూల్స్ పేర్కొంది. 483 పరిశీలనలతో జీరో అని తేలిందని వెల్లడించింది. ఈ ఆడిట్ ఆంకాలజీ, నాన్ ఆంకాలజీ ఉత్పత్తుల కోసం యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్స్ (ఎపిఐ), ఫార్ములేషన్స్ (ఎఫ్‌డిలు) కోసం ప్రీ అప్రూవల్ ఇన్‌స్పెక్షన్ (పిఎఐ), సిజిఎంపి ఆడిట్‌కు ఉద్దేశించినవని గ్రాన్యూల్స్ ఇండియా ఎండి కృష్ణ ప్రసాద్ తెలిపారు. తమ యూనిట్‌కు జీరో అబ్జర్వేషన్ సర్టిఫికెట్ లభించడమంటే అధిక నాణ్యత ప్రమాణాలు, అత్యుత్తమ ప్రపంచ ప్రమాణాలతో పోల్చదగినదన్నారు. మరిన్ని ఆరోగ్య సంరక్షణను మెరుగుపరిచే ఉత్పత్తులను తయారు చేస్తూ ముందుకు సాగుతామని తెలిపారు.

# రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు చేయాలి

నల్గొండ, అక్షిత ప్రతినిధి :



యాసంగి ధాన్యం సేకరణ విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. సోమవారం తన చాంబర్లో రైస్ మిల్లర్లు, పౌరసరఫరాలు మార్కెటింగ్ తదితర అందిత శాఖల అధికారులతో యాసంగి ధాన్యం సేకరణపై సమీక్షించారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం మొత్తం వివరాలను సమీక్షించడమే కాకుండా, ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత రైతు ఖాతాలో తక్షణమే డబ్బులు జమ అయ్యే ప్రాసెస్ కు సంబంధించి అన్నిస్థాయిల్లో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ జాప్యం లేకుండా ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. మిల్లర్లు ప్రభుత్వం సూచించిన విధంగా జాప్యం లేకుండా సీఎంఆర్ ధాన్యాన్ని ఇవ్వాలన్నారు.ట్రక్ షీట్ తో పాటు, ఎఫ్ ఏ క్యూ రిపోర్టు కచ్చితంగా ఉండేలా ఏ ఈ ఓ లు చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.ట్రక్ షీట్ తెప్పించుకొని సాధ్యమైనంత త్వరగా ట్యాబ్ లో అప్లోడ్ చేయాలని ఈ విషయంలో ఎవరు ఆలస్యం చేయొద్దన్నారు. తాలు విషయంలో ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు.ధాన్యం రవాణాకు సంబంధించిన సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారుమిల్లర్లు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని,తక్కువ ధరకు కొనుగోలు చేసినట్లు దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉండాలని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా నీడ, త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద టార్పాలిన్లను రెడీగా ఉంచాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డీఎస్ఓ వెంకటేశ్వర్లు, మార్కెటింగ్ ఏడి శ్రీకాంత్, సివిల్ సప్లై డిఎం నాగేశ్వరరావు, డీసివో, కిరణ్ కుమార్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ల ప్రక్రియకు సహకరించాలి




నల్గొండ, అక్షిత ప్రతినిధి

లోక సభ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పక్షాలు పూర్తి సహకారం అందించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్ కోరారు.సోమవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నామినేషన్ల ప్రక్రియపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఏప్రిల్ 18 నుండి నామినేషన్ల ప్రక్రియ మొదలవుతున్న నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహారణ అంశాలపై ఆయన కూలంకుశంగా వివరించారు.లోక సభ ఎన్నికల సందర్భంగా ఈనెల 18 నుండి 25 వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని , 26 నామినేషన్ల పరిశీలన, 29 న ఉపసంహరణ ఉంటుందని వెల్లడించారు.నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి ఛాంబర్ లో నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఉదయం 11 గంటలనుండి మధ్యాహ్న 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని,మధ్యాహ్నం 3 తర్వాత నామినేషన్లు స్వీకరించడం జరగదని ఆయన స్పష్టం చేశారు.నామినేషన్ వేయడానికి వచ్చిన అభ్యర్థులు వారితోపాటు, అనుమతించే వ్యక్తులు, వాహనాలు, తదితర అంశాలను అదనపు కలెక్టర్ వివరించారు .నామినేషన్ వేయడానికి ముందే పోటీ చేసే అభ్యర్థి పేరు మీద ఏదైనా జాతీయ బ్యాంకులో ఎలక్షన్ ఎక్స్పెండిచర్ కోసం కొత్త ఖాతా తెరవాలని ఆయన తెలిపారు. నామినేషన్ల సందర్భంగా ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 12500 /- రూపాయలు, సాధారణ అభ్యర్థులు 25 వేల రూపాయలు సెక్యూరిటీ డిపాజిట్ చేయవలసి ఉంటుంది అన్నారు.ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నామినేషన్ల సందర్భంగా అభ్యర్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాజకీయ పార్టీ ల ప్రతినిధులకు ఆయన అవగాహన కల్పించారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసిన అనంతరం అభ్యర్థుల ఖరారు తర్వాత ఎన్నికల ఖర్చుల నిర్వహణ , ఎన్నికల ప్రవర్తన నియమావళి, పాటించవలసిన నియమ నిబంధనలు , ప్రజా ప్రతినిధ్య చట్టం పై వివరంగా తెలిపారు. ఎన్నికల సందర్భంగా ప్రచురించే కరపత్రాల విషయంలో ప్రజా ప్రతినిధ్య చట్టంలోని 127 -ఏ నిబంధనలు తప్పనిసరిగా పాటించవలసి ఉంటుందని తెలిపారు. లోక సభ ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు 95 లక్షల కు మించి ఖర్చు చేయకూడదని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో స్పెషల్ కలెక్టర్ నటరాజ్ ,కాంగ్రెస్ పార్టీ నుండి అశోక్, టిఆర్ఎస్ అధికార ప్రతినిధి బక్క పిచ్చయ్య, బిజెపి నాయకులు పోతెపాక లింగస్వామి, సిపిఎం నుండి నర్సిరెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీ జనరల్ సెక్రెటరీ యార శ్రీను తదితరులు హాజరయ్యారు.



# ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడు

## జగదీష్ రెడ్డి జాగ్రత్తగా ఉండు

## డిసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్ ఎదురు దాడి

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మాజీమంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి.. యాదాద్రి భువనగిరి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో నోటికి వచ్చినట్లు మాట్లాడటం తగదని డిసిసి అధ్యక్షులు కె. శంకర్ నాయక్ హేచ్చరించారు. సోమవారం స్థానిక రాజీవ్ భవన్ లోజరిగిన సమావేశంలో మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉండే, ప్రజల కోసం పనిచేసే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై అవాకులు చెవాకులు మాట్లాడిండు..రండ, ఏం పీకలేరని పిచ్చి పిచ్చిగా మాట్లాడిండన్నారు . ఆయన స్థాయికి మించి మాట్లాడుతున్నాడని ఆయన వైఖరి మారకపోతే తీవ్రపరిణామాలు ఎదుర్కోక తప్పదన్నారు. జగదీష్ రెడ్డి మాట్లాడుతూ అమలు కానీ హామీలిచ్చిన కాంగ్రెస్ నాయకులు రండలు అంటూ నోరు పారేసుకుంటున్నడన్నారు.%జూ% మరి నీ పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఉమ్మడి నల్గొండలో రాష్ట్ర క్రైం రికార్డ్స్ బ్యూరో లెక్కల ప్రకారం 1102 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నరని చెప్తుంది. రాష్ట్ర రైతు స్వరాజ్య వేదిక కూడా ఇదే విషయాన్ని తేటాతెల్లం చేసిందన్నారు. ఆయన ఒక జోకర్, కమీషన్లు వసూల్ చేసి కేసిఆర్ అకౌంట్లో వేసే ఒక బ్రోకర్అన్నారు.రైతుల పంటలు ఎండిపోతున్నాయి దొంగతనాలు జరుగుతున్నాయి.. రైతులు ఎక్కడ దొంగతనం చేశారో జగదీష్ రెడ్డి చెప్పాలి. లేదంటే ముక్కు నేలకు రాసి రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి.నల్గొండ క్రైం రికార్డ్స్ లో ఎక్కడా రైతు దొంగతనాలు జరిగినట్టు లేవని పోలీసులు చెప్తున్నరు. జగదీష్ రెడ్డి రైతులు దొంగతనాలు చేస్తున్నరని రైతులను అవమానిస్తున్నడు.. రైతు దొంగతనాల సంగతి దేవుడు ఎరుగుగని.. పెట్రోల్ పంపులో నువ్వు దొంగిలించిన 1 లక్ష 80 వేల రూపాయల దొంగతనం గురించి మాత్రం జిల్లా మొత్తం మాట్లాడుటుకుంటున్నారన్నారు.జగదీశ్ రెడ్డి సిగ్గు ఎగ్గు లేకుండా కుక్కల్లాగా జిల్లా మంత్రి మొరుగుతున్నాడన్నారు. కోమటిరెడ్డి నెల రోజుల నుండి కనపడుత లేదు ... రైతులకి మొకం చాటేసి తీరుగుతున్నాడనడం తగదన్నారు . పదేండ్లు మంత్రిగా పనిచేసిన జగదీష్ రెడ్డికి ఇంగిత జ్ఞానం ఉండాలే అన్నారు. ప్రజల కోసం నిత్యం పరితపించే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని పట్టుకొని కుక్కలాగా మొరుగుతున్నడని పరుష పదజాలం వాడుతున్నడు.. కుక్క, నక్క అని మాట్లాడితే రైతులు, ప్రజలు ఆయనను ఓటుతో చెంప చెల్లుమనిపిస్తరు. ఆయన దళితుల భూములు లాక్కున్న గుంటకండ్ల గుంటనక్క.. పేదోళ్ల భూములు కబ్జాలు చేసిన పీతిరిగద్ద. బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు మదన్ మోహన్ రెడ్డి, రాంరెడ్డితో పాటు మరో వ్యక్తిని హత్యలు చేసిన హ్యాట్రిక్ మర్డరర్.. జిల్లా బహిష్కరణ కు గురైన కూనీకోరు.. కేసిఆర్ గ్లాస్ లో సోడాకలిపి మంత్రి అయిన వరల్డ్ చీప్ లీడర్.. అట్లాంటి వ్యక్తి నీతి, నిజాయితీగా బ్రతికే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నడు. బిడ్డా జగదీష్ రెడ్డి మేం మాట్లాడుడు మొదలుపెడితే ఇంట్లో నుంచి%జూ% అడుగు బయటపెట్టలేవు.. జాగ్రత్తా. అయినా.. సేవే జీవితంగా బతికే వెంకట్ రెడ్డిని విమర్శించే స్థాయా జగదీష్ రెడ్డిది. జగదీష్ రెడ్డి దురాగతాలకు ప్రజలంతా ఒక్కటై జిల్లా మొత్తంలో 11 నియోజకవర్గాల్లో చిత్తుచిత్తుగా ఓడిస్తే.. 3 వేలతో చావు తప్పి కన్నులొట్టబోయి గెలిచిన తోకగానివి... నువ్వా కోమటిరెడ్డిని



విమర్శించేది.. వచ్చే ఎన్నికల్లో నీకు 3000 వేల ఓట్లు కూడా రావు రాసిపెట్టుకో. మంత్రి కోమటిరెడ్డి మిర్యాలగూడలో వడ్ల కొనుగోలు, మిల్లర్లపై చర్యలు గురించి కలెక్టర్ కి ఆదేశాలు ఇచ్చారు.. ఏం అయింది... చర్యలు లేవు పైగా గిట్టుబాటు ధర ఇవ్వడం మానేశారు అంటడు.. జగదీష్ రెడ్డి నువ్ మంత్రిగా ఉన్నప్పుడు ఎన్నడన్న వరికల్లాలను చూసిన మొహమా నీది.. కలెక్టర్ కు మంత్రి ఆదేశాలు ఇచ్చిండు చర్యలు లేవు అంటున్నవ్.. ఇంత అవగాహన లేకుండా నువ్ పదేండ్లు మంత్రిగా ఎట్ల పనిచేసినవ్ మర్డర్లు చేసుడు, దొంగతనాలు చేసుడు, భూకబ్జాలు చేసుడు, ఇసుక దందాలు చేసే నీకు అడ్మిస్ట్రేషన్ గురించి ఏం తెలుసు.. నీకు, నీ బాసు.. ఆయన గ్లాసు తప్పా పరిపాలనమీద ఏం అవగాహన లేదన్నారు. ఇప్పటికైన%జూ% హైదరాబాద్ ఎన్ఐఆర్డికి పోయి గ్రామీణ వ్యవసాయం, మార్కెటింగ్ విధానాలు, అడ్మినిస్ట్రేషన్ గురించి తెలుసుకుంటే మంచిదన్నారు.మంత్రి మిర్యాలగూడలో రైతుల సమస్యలు తెలుసుకొని కలెక్టర్ కు ఆదేశాలిస్తే.. ఇప్పటి వరకు జిల్లాలోలక్ష టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేశారన్నారు. 5 లక్షల టన్నుల లక్ష్యంగా పెట్టుకొని జిల్లా యంత్రాంగం రాత్రింబవళ్లు పనిచేస్తున్నారు. ప్రతీరోజు 370 ఐకేపీ సెంటర్ల ద్వారా 10-12 వేల టన్నులు కొనుగోళ్లు చేస్తున్నరు. దానికోసం 450-500 లారీలు వినియోగిస్తున్నరు. సన్న ధాన్యానికి మిల్లర్లు రూ. 2300 %-%రూ.2600 చెల్లిస్తున్నరు. దొడ్డు ధాన్యానికి రూ. 2203 మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నదని, దీనికోసం ఎంఆర్ఓలు, ఆర్డీఓలు, డిఎస్ఓలు, నిరంతరం ఐకేపీ సెంటర్ల చుట్టూ తిరుగుతున్నరు. మంత్రి ఆదేశాలతో రైతులంతా తమ ధాన్యాన్ని మద్దతు ధరకు అమ్ముకుంటున్నమని సంతోషంగా ఉన్నరు. ఇవేవీ తెలియకుండా రాజకీయాల కోసం పిచ్చికూతలు కూయడం ఎందుకు జగదీష్ రెడ్డి అన్నారు.మోడీని ఎదిరించిన వ్యక్తి కేసిఆర్. కెసిఆర్ ముందు కాంగ్రెస్ వాళ్లు ఎంత...కేసీఆర్ కాలి గోటికీ కూడా పనికిరారు... మోడీనే ఏం పీకలేక పోయిండు, మీరేం పీకుతారు రేవంత్ రెడ్డి.. అంటడు. ఏం పీకనప్పుడు మళ్లీ తొడగొట్టుడు ఎందుకు.. మిమ్మల్ని ప్రజలు పీకి అవతల పడేస్తే మూసీనది మురుగులో పడి బొర్రుతున్నరు.. ఇంకా సిగ్గులేకుండా ప్రగల్భాలు పలుకుడు ఎందుకు..? ఇప్పటికే కేసిఆర్ బిడ్డ తీహాడ్ జైల్లో ఊచలు లెక్కబెడుతుంది. రేపో మాపో ఫోన్ ట్యాపింగ్ కేసులో మీ నాయకుడు కేసిఆర్ చర్లపల్లి జైలుకు పోతడు.. యాదాద్రి పవర్ ప్లాంట్ అక్రమాలతో నువ్ కూడా చర్లపల్లి జైలుకు పోక తప్పదు. ఇంకా ఈ మేకపోతూ గాంభీర్యం ఎందుకని ప్రశ్నించారు. 100 రోజులలో 200 మంది రైతులు చనిపోయారు.. మీ ప్రభుత్వానికి కనబడడం లేదా .. 2014 ముందు ఉన్న పరిస్థితి ఇప్పుడు వచ్చింది.. ఆడవారు బిందెలు పట్టుకుని రోడ్లమీదకి వచ్చే పరిస్థితి వచ్చింది...తాగు, సాగు నీళ్లు లేవు.. కరంట్ లేదు.. కాంగ్రెస్ వచ్చింది సర్వనాశనం అయిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు కర్రుకాల్చి వాత పెట్టాలని, కాంగ్రెస్ అహంకారం అణిచివేయాలని, కాంగ్రెస్ ను బొంద పెట్టాలని పిచ్చి పిచ్చిగా జగదీష్ రెడ్డి మాట్లాడుతున్నారన్నారు. రైతులు కష్టాల్లో ఉంటే ధైర్యం చెప్పాలి బీఆర్ఎస్ నాయకులు పదే పదే రైతులు చనిపోతున్నరని వారిని భయాందోళనలకు గురిచేస్తున్నారన్నరు. చావులతో రాజకీయం చేయడం దేశ చరిత్రలో బీఆర్ఎస్ పార్టీది అందెవేసిన చేయి. రైతులు చచ్చిపోతే సానుభూతి వ్యక్తం చేయాలి కానీ.. ఇంతమంది సచ్చిపోయింద్రు.. అంతమంది సచ్చిపోయింద్రని రైతుల ఆత్మస్థైర్యం దెబ్బతీయడం ఏంటీ పైశాచిక ఆనందం కాకపోతే ఏంటి? బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఒక్క నల్గొండ జిల్లాలోనే 1102 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నరని రాష్ట్ర క్రైం రికార్డ్స్ బ్యూరో అధికారిక లెక్కలు స్పష్టం చేస్తున్నయన్నారు. అనధికారికంగా మరో 2 వేల రైతులు చనిపోయింద్రు.. కానీ అధికారమదంతో మీడియాను చెరబట్టిన బీఆర్ఎస్ దొంగలు రైతు ఆత్మహత్యలను సాధారణ మరణాలుగా చెప్పి రైతు కుటుంబాలను ఆగం చేసింద్రని అరోపించారు . ఇన్ని దురాగతాలు జరిగితే కనీసం స్పందించని ఈ జోకర్ రెడ్డి నేడు నల్గొండ కోసం ఎన్నో త్యాగాలు చేసిన మంత్రి కోమటిరెడ్డిపై ఇష్టం వచ్చినట్లు అవాకులు చెవాకులు పేలుతున్నడని విమర్శించారు. నల్గొండ ఫ్లోరోసిస్ నివారణ కోసం, తెలంగాణ సాధన కోసం ప్రాణాలకు తెగించి ఆమరణ నిరాహార దీక్ష చేసిన నిజాయితీ పరుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీ కేసిఆర్ లాగా నాలుగు గోడల మధ్య ఇడ్లీలు, ఉప్మాలు, జ్యూసులు, సెలైన్ల దీక్ష చేసి ప్రజల్ని మోసగించలేదన్నారు తెలంగాణ కోసం మంత్రి పదవిని విసిరికొడితే తెలంగాణ వచ్చేదాక మళ్లీ మంత్రి పదవి జోలికి పోలేదన్నారు. మంత్రి పదవిలోకి వచ్చినకాడికెళ్లీ ఉమ్మడి జిల్లాలోనే ఉంటున్న ఆయన నల్గొండ గురించి పని చేయని రోజు, ఆయన%జూ% దానధర్మాలు చేయని రోజు ఒక్కటన్న ఉన్నదా, పిల్లికి బిచ్చం పెట్టని నువ్వు%జూ% ధర్మరాజులాంటి కోమటిరెడ్డిని ఇష్టంవచ్చినట్టు విమర్శిస్తావా అని హేచ్చరించారు. ఖబడ్దార్ బిడ్డా జగదీష్ రెడ్డి%జూ% మోయినాబాద్ లో 80 ఎకరాలు ఎట్ల వచ్చిందని ప్రశ్నించారు. 5 ఎకరాల బంగళా ఎక్కడికెళ్లి వచ్చింది, %జూ% వేలకోట్ల అక్రమాస్తులు ఎట్లొచ్చినయన్నారు. పేదల, దళితుల భూములను ఆక్రమించిన ఆక్రమణదారువు%జూ% నువ్వు ఉప్పల్ లో చిన్న వాటర్ ప్లాంట్ నడుపుకునే నీకు ఇన్ని కోట్ల ఆస్తులు ఎక్కడికెళ్లి వచ్చినయని ప్రశ్నించారు. యాదాద్రి ప్లాంట్ లో జరిపిన అక్రమాలపై జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి నీ బండారం మొత్తం బయటపెట్టినట్టు మీడియాలో వార్తలు వస్తున్నయన్నారు. రేపో మాపో నువ్వు బాస్ కేసిఆర్ చర్లపల్లి జైల్లో గిన్నెలు, గ్లాసులు నింపుకుంటూ హ్యాప్పిగా ఉండండాలన్నారు .లిక్కర్ వ్యాపారం చేసి జైలుకు పోయిన నువ్వు 6 సార్లు ప్రజాప్రతినిధిగా గెలిచిన ప్రజానాయకున్ని విమర్శించేముందు గతం గురించి నువ్వు ఆత్మవిమర్శ చేసుకొని మాట్లాడాలని కోరారు. ఎన్నడన్న ప్రజలతో నేరుగా మాట్లాడినవా కారడ్డం మాటలు, కండ్ల కిందికెళ్లి అహంకారంగా చూసే చూపులు తెలంగాణ ఉద్యమం లేకపోతే బతుకు బస్టాండ్ల వద్ద వాటర్ బాటిళ్లు అమ్ముకోవడానికి కూడా పనికిరాదన్నారు. నీలాంటి అహంకారికి ప్రజల గురించి, వాళ్ల కష్టం గురించి, వాళ్ల కోసం ఎట్ల పనిచేయాలో ఏం తెలుస్తదన్నారు. ఇంకోసారి కోమటిరెడ్డి వెంకట్రెడ్డిని విమర్శిస్తే నువ్వు ఎక్కడి వాటర్ ప్లాంట్ నుంచి వచ్చినవో ప్రజలు అక్కడికే పంపిస్తరు బిడ్డా జాగ్రత్త అని హెచ్చరించారు.

# ఆగస్టు 15 వరకు రుణమాఫీ

**ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతాం**

**రుణమాఫీ విషయంలో వెనకడుగు వేసేదే లేదు**

**త్వరలోనే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు**


**కమిటీల ద్వారా లబ్ధిదారులకు అందిస్తాం**

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

## కీలక హామీ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనకడుగు వేసేదే లేదన్నారు. త్వరలోనే అర్హులైన వారిని ఇందిరమ్మ కమిటీల ద్వారా గుర్తించి.. లబ్ధిదారులకు అన్ని పథకాలు అందిస్తామన్నారు. రాష్ట్రంలోని ముదిరాజ్ లకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కీలక హామీ ఇచ్చారు. ముదిరాజ్ లను బీసీ-డీ నుంచి బీసీ-ఏ లో చేర్చేందుకు పోరాడుతామన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక హామీలను ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కు 15 ఎంపీ స్థానాలు గెలిపిస్తే ముదిరాజ్ వ్యక్తికి మంత్రిగా చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి మాటిచ్చారు. కాంగ్రెస్ పార్టీ దొరలకు, పెత్తందారులకు మాత్రమే టికెట్ ఇవ్వదని.. అన్ని వర్గాల వారికి టికెట్ ఇచ్చి గెలిపించిందని గుర్తు చేశారు. రాష్ట్ర జనాభాలో ముదిరాజ్ లు 10 శాతం మంది ఉంటే.. కేసీఆర్ కేవలం ఒక్కరికి మాత్రమే సీటు ఇచ్చారని అన్నారు. ప్రజల కోసం కేసీఆర్ పట్టించుకోలేదు కనుకనే.. వంద అడుగుల గోతిలో బీఆర్ఎస్ ను పాతిపెట్టారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణ పేట జిల్లాలో కాంగ్రెస్ నిర్విహించన జనజాతర సభలో ముఖ్యమంత్రి ప్రజలకు ఈ హామీలు ఇచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం మహబూబ్ నగర్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తోందని సీఎం తెలిపారు. పక్కనుంచే కృష్ణా నది పారుతున్నా సరే బీఆర్ఎస్ పట్టించుకోకపోవడంతో.. చుక్క నీరు లేకుండా పోయిందన్నారు. అందుకే రూ.4వేల కోట్లతో మక్తల్, నారాయణపేట్ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి%ఔ% లక్షా 30 వేల ఎరకాలకు నీళ్లిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. నారాయణపేట్, కొడంగల్, పగిరి, వికారాబాద్ ప్రజలు రైల్వే లైన్ కోసం ఎదురు చూస్తున్నారని దాన్ని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని సీఎం మాటిచ్చారు. గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ ను కేటాయించిందని.. కానీ బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేసి దాన్ని ఆపించిందని అన్నారు. అయితే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వికారాబాద్-కృష్ణా రైల్వే జోన్ తీసుకువస్తామన్నారు.



# అబద్దాలు చెప్పి అధికారంలోకి కాంగ్రెస్

## పదేళ్లలో ప్రజలను పట్టించుకోని బీజేపి

## ప్రజల కోసం బీఆర్ఎస్ పార్టీ పని చేస్తుంది

## కోస్గి సభలో హరీశ్ రావు విమర్శలు



**నారాయణపేట,అక్షిత ప్రతినిధి :**

మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 6 గ్యారంటీలు ఇస్తామని ప్రజలకు అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సోమవారం నాడు జిల్లాలోని కోస్గిలో పర్యటించారు. ఈ సందర్భంగా నేతలకు లోక్‌సభ ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎన్నికలకు సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించారు. ఎన్నికల్లో గెలిచిన, ఓడిన ప్రజల కోసం బీఆర్ఎస్ పార్టీ పని చేస్తుందని తెలిపారు. 10 ఏళ్లు బీజేపీ అధికారంలో ఉందని.. ప్రజలకు ఏం చేసిందని ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లు అడుగుతుందని ప్రశ్నించారు. తెలంగాణకు మోదీ ప్రభుత్వం ఒక్క మెడికల్ కాలేజ్ , నర్సింగ్ కాలేజ్, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. వరికి రూ. 500 బోనస్ ఏమైందన్నారు. రైతు భరోసా కింద రూ.15 వేలు ఎక్కడని నిలదీశారు. గత కేసీఆర్ ప్రభుత్వం ప్రకటించిన పథకాలన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ చేసిందని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో అయిన పథకాలు వస్తున్నాయి అనుకున్నా కానీ ఇక్కడ కూడా రావట్లేదని అన్నారు. అందర్నీ మోసం చేసిన కాంగ్రెస్‌ని పార్లమెంట్ ఎన్నికల్లో తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. కొడంగల్‌లో ఫార్మా సిటీ కోసం హకీమ్‌పేట, పోలేపల్లి, రైతులకు చెందిన భూములను బలవంతంగా గుంజుకుంటున్నారని రైతులు తనకు లేఖ ఇచ్చారని తెలిపారు. రైతులు ఎవ్వరు కూడా బాధపడవద్దని... ఆ బాధిత రైతుల పక్షాన అవసరం అయితే అసెంబ్లీలో కొట్లాడుతానని ధైర్యం కల్పించారు. మహబూబ్ నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డిని ఎంపీగా గెలిపించాలని హరీశ్‌రావు కోరారు.

# శాంతియుతంగా సార్వత్రిక ఎన్నికలు

## సమన్వయ సమావేశంలో ఇరు రాష్ట్రా అధికారులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు సమన్వయంతో పని చేయాలని తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు నిర్ణయించాయి. ఈ మేరకు అంతర్రాష్ట్ర ఎన్నికల సంబంధిత అంశాలపై తెలంగాణ సచివాలయంలో సోమవారం సమన్వయ సమావేశం జరిగింది. సమావేశంలో సీఎస్‌లు శాంతికుమారి, జవహర్‌రెడ్డి, డీజీపీ రవిగుప్తా పాల్గొనగా.. వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ మే 13న జరిగే పోలింగ్‌ను సక్రమంగా నిర్వహించేందుకు ఇప్పటికే సరిహద్దు రాష్ట్రాల పరిధిలోని కలెక్టర్లు, వివిధశాఖ ఉన్నతాధికారుల సమన్వయ సమావేశాలు నిర్వమించినట్లు తెలిపారు. అక్రమ మద్యం, ఓటర్లను ప్రలోభపెట్టేందుకు వివిధ వస్తువుల రవాణా, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేశామన్నారు. శాంతిభద్రతల పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని.. ఇదే వాతావరణాన్ని పోలింగ్ వరకు పకడ్బందీగా కొనసాగించేందుకు ఉభయ రాష్ట్రాల మధ్య సీఎస్‌ల సమావేశం దోహదపడుతుందని పేర్కొన్నారు. గోవా, కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం, డ్రగ్స్, ఇతర వస్తువులు రవాణా కాకుండా సరిహద్దుల్లో ఉన్న చెక్‌పోస్టుల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలంగాణ తరఫున పోలీస్ శాఖ ద్వారా 36 అంతరాష్ట్ర చెక్ పోస్టులు, ఆటవీ శాఖకు సంబంధించి మూడు అంతరాష్ట్ర చెక్ పోస్టులు, ఎక్సైజ్‌శాఖ ఎనిమిది, 224 ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు, వాణిజ్యపన్నుల శాఖ ద్వారా ఏడు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి 24గంటల పటిష్టమైన గస్తీని ఏర్పాటు చేసినట్లు వివరించారు. తెలంగాణలో తీవ్రవాద ప్రాబల్యం లేదని, ఛత్తీస్‌గఢ్ నుంచి మావోయిస్టుల కార్యకలాపాలు జరుగకుండా ఇరు రాష్ట్రాలు పోలీసులు, కేంద్ర బలగాలు పటిష్టమైన సమన్వయంతో పని చేస్తున్నాయని తెలిపారు. ఏపీ సీఎస్ జవహర్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ, లోక్‌సభ స్థానాలకు ఒకేసారి ఎన్నికలు జరుగుతున్నందున.. ఈ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పూర్తిస్థాయి సమన్వయంతో కృషి చేస్తున్నామన్నారు.

# బిఆర్ఎస్ ఓడిపోవడంతో ప్రజల్లో ఆలోచన

## బాజిరెడ్డిని గెలిపిస్తే ప్రజాగొంతుక అవుతారు

## రాజ్యసభ సభ్యుడు సురేశ్ రెడ్డి

**జగిత్యాల, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారం నమ్మి ప్రజలు ఓట్లు వేసి గెలిపించారని, నిజస్వరూపం తెలియడంతో ఇప్పుడు చింతిస్తున్నారని రాజ్యసభ సభ్యుడు సురేష్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ఓడిపోవడపై దేశంలో చర్చ జరుగుతున్నదని సురేష్ రెడ్డి అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో జరిగిన అభివృద్ధి దేశానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వం లేదని ప్రజలు బాధపడుతున్నారని, కెసిఆర్ ఉండివుంటే ఇలా జరిగేది కాదని అనుకుంటున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఢిల్లీలో తెలంగాణ వాదం వినిపించడానికి నిజామాబాద్ ఎంపీగా బాజిరెడ్డి గోవర్దన్ గెలువాల్సిన అవసరం ఉందన్నారు. మోదీ రాక ముందు దేశంలో అప్పు రూ.63 లక్షల కోట్లు ఉంటే బీజేపీ వచ్చాక రూ.163 లక్షల కోట్లు అప్పు అయిందన్నారు. అయినా దేశం పేదరికంలో 104వ స్థానంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అదాని, అంబానీ చేతుల్లో దేశ ఆర్థిక వ్యవస్థ ఉందన్నారు.

# ప్రజాశీర్వాదంతో ప్రాణాలతో బయటపడ్డా

## ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు

## మళ్లీ అధికారంలోకి వచ్చేది మనమే

## ఒకరోజు విశ్రాంతి తరవాత బస్సుయాత్ర ప్రారంభం

## కేసరపల్లి వద్ద ఆతర ప్రారంభించిన జగన్

## భారీగా తరలి వచ్చి పరామర్శించిన నేతలు



**విజయవాడ,అక్షిత ప్రతినిధి :**

బస్సు యాత్రకు వస్తున్న ఆదరణ చూసే దాడులు చేస్తున్నారని,రాయి దాడి ఘటనపై సీఎం జగన్ తొలిసారి స్పందించారు. విజయవాడ సమీపంలోని కేసరపల్లి వద్ద తనను కలిసిన కృష్ణా, గుంటూరు జిల్లాల నేతలను ఆయన కలిశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. బస్సు యాత్రకు వస్తున్న ఆదరణ చూసే దాడులు చేస్తున్నారన్నారు. ప్రజల ఆశీర్వాదంతో ప్రాణాపాయం తప్పిందని, మరోసారి అధికారంలోకి వస్తున్నామని విశ్వాసం వ్యక్తం చేశారు. తనను ఎలాంటి దాడులు ఆపలేవన్నారు. ప్రజల మద్దతుతో మరింత ముందుకెళ్తానన్నారు. ఏ ఒక్కరూ ఆందోళన చెందవద్దని జగన్ చెప్పారు. ధైర్యంతో ముందడుగు వేద్దామని కార్యకర్తలతో పేర్కొన్నారు. దేవుడి దయ, ప్రజల ఆశీర్వాదం తమకు ఉన్నాయన్నారు. ప్రజల ఆశీస్సులతోనే దాడి నుంచి తప్పించుకోగలిగానని తెలిపారు. ఒకరోజు విరామం తరువాత సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సు యాత్రను కొనసాగించారు. నవరత్న పథకాల ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ న్యాయం జరిగిందనీ, ప్రజల ఆశీర్వాదం ఉన్నాయని, ధైర్యంగా అడుగులు ముందుకేద్దామని వైసిపి అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. విజయవాడలో రాయి దాడి తర్వాత డాక్టర్ల సూచనతో ఒకరోజు విశ్రాంతి తర్వాత బస్సు యాత్రను ముఖ్యమంత్రి సోమవారం ప్రారంభించారు. గాయమైన జగన్‌ను పరామర్శించేందుకు కేసరపల్లి క్యాంపునకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు. ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రిపై హత్యాయత్నం ఘటనపై తీవ్ర విచారం వ్యక్తంచేశారు. వైసిపి తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని, బస్సు యాత్రకు వస్తున్న విశేష ఆదరణచూసి తట్టుకోలేక ఈ దారుణానికి పాల్పడ్డారని ముఖ్యమంత్రితో అన్నారు. ప్రజల ఆశీర్వాదం వల్లే అదృష్టవశాత్తూ ఈ దాడి నుంచి సీఎం తప్పించుకున్నారన్నారు. ఇలాంటి దాడులు ఆపలేవని ముఖ్యమంత్రి నేతలతో అన్నారు. దేవుడు దయ, ప్రజల ఆశీర్వాదం ఉన్నాయని నాయకులతో అన్నారు. ధైర్యంగా అడుగులు ముందుకేద్దామన్నారు. ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. వైసిపిలో చేరిన టిడిపి నాయకులుమైనార్టీ ÷నాన్స్ కార్పొరేషన్, హజ్ కమిటీ మాజీ ఛైర్మన్ అహ్మద్ హుస్సేన్, టిడిపి అధికార ప్రతినిధి ముస్తఫా మోమిన్, కర్నూలు జిల్లా తాలిమీ బోర్డు అధ్యక్షులు ముఫ్తీ నూర్ మహ్మద్, మహ్మద్ ఇలియాస్ వైసిపిలో చేరారు. శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి (వైసిపి) వారిని స్వాగతించగా సిఎం వైసిపి కండువాలు వేసి ఆహ్వానించారు. ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి సీనియర్ నాయకుడు చిరుమామిళ్ల శ్రీనివాసరావు (అలియాస్ బుజ్జి), నందిగామ ఎఎంసి మాజీ ఛైర్మన్ వ్డడెలి శ్రీనివాసరావు, మాజీ వైస్ ఛైర్మన్ వై.రామారావు, గోడపాటి బూరరావు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి షేక్ కరీముల్లా, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ అధ్యక్షురాలు డాక్టర్ షేక్ హసీనా, కొమ్ము విజయరాజు చేరారు. ఎంపి కేశినేని శ్రీనివాసరావు (నాని), నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ పాల్గన్నారు. పెనమలూరు నియోజకవర్గ టిడిపి నేతలు దేవినేని గౌతమ్, చలసాని పండు కుమార్తె చలసాని స్మిత, బిసివై పార్టీ నుంచి కె.ఉమావల్లియాదవ్, మాదిగ హక్కుల కమిటీ ఫౌండర్ గురివిందపల్లి చిట్టిబాబులు వైసిపిలో చేరారు. వీరిని మంత్రి జోగి రమేష్ ఆహ్వానించారు.వైసిపి శ్రేణుల సందడికేసరపల్లి నుంచి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్రకు గన్నవరంలో వేలాది మంది ఘనస్వాగతం పలికారు. యువకులు, మహిళలు సందడి చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ ఆధ్వర్యంలో గన్నవరం, ఉంగుటూరు మండలాల నుంచి వాహనాల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున గన్నవరం తరలించారు. గాంధీ బమ్మ సెంటర్లో జన సందోహం కనిపించిది. ఉదయం 9.30 గంటలకు బస్సు యాత్ర ప్రారంభమవుతుందని ప్రకటించినా అవుటపల్లి, తేలప్రోలు, జంక్షన్ గ్రామాల్లో కొనసాగిన బస్సు యాత్రలోని సన్నివేశాలే ఇందుకు నిదర్శనం. యాత్రలో ఆద్యంతం ప్రజల నుంచి స్వాగతం లభించడంతో పాటు, మండుటెండను సైతం లెక్క చేయకుండా ముసలిముతక, మహిళలు, యువత బ్రహ్మరథం పట్టారు. మందుబాబులు రోడ్లపై చిందులు తొక్కారు. ఉదయం 11 గంటల ప్రాంతంలో కేసరపల్లి శిబిరం నుంచి యాత్రను ప్రారంభించారు. గన్నవరంలో వంశీ కార్యాలయం వద్ద భారీ గజమాలతో స్వాగతం పలికారు. గన్నవరం,ఉంగుటూరు, విజయవాడ రూరల్ మండలాల గ్రామాలోని ప్రజలు గన్నవరం గాంధీ బమ్మ సెంటర్లో రోడ్డు మీదకు చేరుకున్నారు. దీంతో ప్రతి పాయింట్ వద్ద సీఎం జగన్ బస్సు పై నుంచి ప్రజలకు అభివాదం చేశారు. వేల మంది జనం జాతీయ రహదారి మీదకు చేరుకునిజేజేలు పలికారు. డీజే సిస్టం వద్ద పాటలకు కుర్రోళ్ళు డాన్సులు వేశారు. జక్కుల నెక్కలం గ్రామానికి చెందిన యువతులు సెంటర్లో డాన్స్ చేస్తూ అందరినీ అలరించారు. షెడ్యూల్ ప్రకారం ఉదయం 9.30 గంటలకు గన్నవరం చేరుకోవాల్సి ఉండగా 11 గంటలు దాటాక చేరుకున్నారు. 12 గంటలకు



11గంటలకు జగన్ బస్సు యాత్రను ప్రారంభించారు. దుర్గాపురం, కొత్తపేట సెంటర్లలో రోడ్డుకు ఇరువైపులా జనాలు నిలబడి సందడి చేశారు. వంశీ కార్యాలయం వద్ద వందలాదిమంది జెండాలు చేతబూని నినాదాలు చేశారు. అక్కడ నుంచి గాంధీ బమ్మ సెంటర్ వరకు అడుగడుగునా జనం జేజేలు పలికారు. రోడ్డుకి నాలుగు వైపులా ఉన్న జనాన్ని చూసి అభివాదం చేసేందుకు జగన్ బస్సు పైన చుట్టూ తిరిగారు. వంశీ జనాన్ని చూపించారు. నియోజకవర్గంలో జాతీయ రహదారి వెంబడి ఉన్న చిన్న అవుటపల్లి, పెద చిన అవుటపల్లి బస్సు యాత్ర చేరింది. అక్కడ జగన్ బస్సు దిగి ఓ వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరించారు. ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున జనాలు కదిలి వచ్చి రోడ్లపై బారులు తీరడంతో ఉదయం నుంచే నిర్దేశిరచిన షెడ్యూల్ కంటే చాలా ఆలస్యంగా యాత్ర కొనసాగింది. అయినప్పటికీ ప్రజలు ఏ మాత్రం విసిగి పోకుండా ఓపికతో వేచిచూశారు. పోలీసులు భారీ బందోబస్తు చేశారు. రోప్ పార్టీ జనాన్ని పక్కకు జరిపేందుకు నానా తండాలు పడ్డారు.

# వేసవి ప్రయాణికులతో రైళ్లు రద్దీ

## మరో 15 ప్రత్యేక రైళ్లను ప్రకటించిన రైల్వే శాఖ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

వేసవి ప్రయాణికులతో రైళ్లు రద్దీగా మారాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ట్రైన్‌లో వెళ్లడమంటే సాహసమే అని చెప్పాలి. ఈ రద్దీని దృష్టిలో పెట్టుకొని దక్షిణమధ్య రైల్వే ప్రత్యేక రైళ్లు నడపాలని నిర్ణయించింది. ఏకంగా 15 రైళ్లను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొచ్చింది. రైల్వే ప్రయాణీకులు తాకిడి నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రయాణీకుల సంఖ్యకు అనుగుణంగా రైళ్ల సంఖ్యను పెంచారు. 15 ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేస్తున్నట్టు రైల్వే అధికారులు వెల్లడించారు. వేసవిలో పెరుగుతున్న ప్రయాణీకుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక రైళ్లు మే ఒకటో తేదీ నుంచి ఆగస్టు రెండో తేదీ వరకు షెడ్యూల్ వారీగా రాకపోకలు కొనసాగిస్తాయని అధికారులు తెలిపారు. పాట్నా – సికింద్రాబాద్, హైదరాబాద్ – పాట్నా, దనపూర్ – సికింద్రాబాద్, దనపూర్ – బెంగుళూరు వంటి స్టేషన్ల మధ్య ఈ ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. రైళ్లు, రిజర్వేషన్ వివరాలకు ఎస్‌సీఆర్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు. దక్షిణ మధ్య రైల్వే అధికారులు అదనంగా ఏర్పాటు చేస్తున్న రైళ్ల వల్ల ప్రయాణీకులకు ఎంతో మేలు కలుగనుంది. వేసవి సెలవులు నేపథ్యంలో అనేక ప్రాంతాలకు, టూర్లకు వెళ్లే వారి సంఖ్య అధికంగా ఉంటుంది. అందుకు అనుగుణంగా రైళ్లు లేకపోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణీకుల ఇబ్బందులను గుర్తించిన దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తోంది. అదనంగా 15 రైళ్లను నడపాలని నిర్ణయించడం వల్ల వేలాది మంది ప్రయాణీకులు సాఫీగా ప్రయాణం సాగించేందుకు అవకాశం కలుగుతుంది. ప్రతిరోజూ వందలాది మంది ఆయా ప్రాంతాలు గుండా ప్రయాణాలు సాగించడానికి అనువుగా ఈ నిర్ణయం దోహదం చేస్తుందని అధికారులు వెల్లడిస్తున్నారు.

# రైతు సంక్షేమమే రేవంత్ లక్ష్యం

**జనగామ,అక్షిత ప్రతినిధి :**


రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎంరేవంత్ రెడ్డి పని చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. ధాన్యం కొనుగోళ్లకు ఆదేశాలు ఇచ్చారని అన్నారు. రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదన్నారు. 24గంటల కరెంట్, పెట్టుబడి, బీమా అన్నవి దేశంలో ఎక్కడా లేవన్నారు. మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని కొనియాడారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు, అవినీతిపైనా కఠిన చర్యలకు ఉపక్రమించారని అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బంది రాకుండా ఆదేశించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందో గుర్తించి ఆదరించారని వెల్లడించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత విద్యుత్‌ను రైతులకు అందిస్తూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నదిని అన్నారు. రేవంత్ పాలనపై ప్రజల్లో మరింత భరోసా పెరిగిందని అన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలని, ఇప్పుడు ప్రజల అభివృద్దే ముఖ్యమని రేవంత్ నిరూపించారని అన్నారు. అవినీతికి తావు లేకుండా మద్దతు ధరలకు ధాన్యం కొనుగోళ్లను చేస్తామని చెప్పడంతో రైతులుకు భరోసా దక్కిందన్నారు. జిల్లాలో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేయడంలో ముందుంటామని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను అప్పటికప్పుడే పరిష్కారానికి కృషి చేయడాన్ని అభినందించారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



## థ్యాంక్స్ చెప్పకుండా ఉండలేకపోతున్నా..

ఉద్వేగాల్ని మనసులోనే దాచుకుని గుంభనంగా ఉండటం కొందరికి చేతకాదు. త్రిప్తి డిమ్రి ఆ తరహా వ్యక్తే. 'ఆనందమైనా, బాధైనా భావోద్వేగం ఏదైనా అస్సలు దాచుకో లేను' అంటున్నది ఈ అందాలభామ. ప్రముఖ పంజాబీ గాయకుడు అమర్‌సింగ్ జీవితం ఆధారంగా రూపొంది, ఇటీవలే ఓటీటీలో విడుదలైన సినిమా 'అమర్‌సింగ్ చంకీల'. బాలీవుడ్ తారలకోసం ముంబాయిలోని ఓ థియేటర్‌లో ఈ సినిమాను ప్రదర్శించారు. సినిమా చూసిన తారలలో త్రిప్తి డిమ్రీ కూడా ఉంది. ఈ సినిమా చూసి ఉద్వేగాన్ని ఆపుకోలేకపోయింది త్రిప్తి. 'చాలాకాలం తర్వాత నేను చూసిన ఉత్తమ సినిమా ఇది. దర్శకుడు ఇంతియాజ్ అలీని థ్యాంక్స్ చెప్పకుండా ఉండలేకపోతున్నాను.







## జూన్‌లో భారతీయుడు 2

కథానాయకుడిగా కమల్‌హాసన్‌కీ, దర్శకుడిగా శంకర్‌కీ మరిచిపోలేని జ్ఞాపకంగా నిలిచిన సినిమా 'భారతీయుడు'. 28ఏళ్ల క్రితమే ఇది పాన్ ఇండియా హిట్. విడుదలైన అన్ని భాషల్లో విజయఢంకా మోగించిన ఈ సినిమాకు సీక్వెల్ అంటే అంచనాలు ఏ స్థాయిలో ఉంటాయో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. అందుకే 'ఇండియన్ 2' కోసం అన్ని వయసులవారూ, అన్ని వర్గాల వారూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం సినిమా ప్రోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉంది. ఈ నెలాఖరున ట్రైలర్‌ను, జూన్‌లో సినిమాను పాన్ వరల్డ్ స్థాయిలో విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఇతర భాషల్లో 'ఇండియన్ 2'గా విడుదల కానున్న ఈ చిత్రాన్ని తెలుగు మాత్రం 'భారతీయుడు 2' పేరుతోనే విడుదల చేస్తున్నామని నిర్మాతల్లో ఒకరైన లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ తెలిపారు.



## హారర్‌కి అందం తోడైతే!?

హారర్ కామెడీ సినిమాలు తీయడంలో దర్శకుడు సుందర్.సి.ది ప్రత్యేకశైలి. తమిళంలో ఆయన దర్శకత్వంలో రూపొందిన 'అరణ్మనై' ఫ్రాంఛైజ్ ప్రేక్షకులను విపరీతంగా కట్టుకుంది. ఈ ఫ్రాంఛైజ్‌లో నాలుగో సినిమా 'అరణ్మనై 4' ఈ నెల 26న థియేటర్లలో విడుదల కానుంది. తెలుగులో 'బాక్' అనే పేరుతో విడుదల చేస్తున్నారు నిర్మాతలు ఖుష్బు సుందర్, ఏసీఎస్ కుమార్. సుందర్.సి. హీరోగా నటించి, దర్శకత్వం వహించిన ఈ సినిమాలో తమన్నా, రాశీఖన్నా కథానాయికలు. ప్రచారంలో భాగంగా ఈ సినిమాలో 'పంచుకో..' అటూ సాగే ఓ గీతాన్ని మేకర్స్ విడుదల చేశారు.

## ఓ విద్యార్థినాయకుడి కథ

1980కాలంలో జరిగిన వాస్తవిక సంఘటనల ఆధారంగా రూపొందుతోన్న రాజకీయ నేపథ్య చిత్రం 'జితేందర్‌రెడ్డి'. రాకేష్ వర్రె ప్రధాన పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి విరించి వర్మ దర్శకుడు. ముదుగంటి రవీందర్‌రెడ్డి నిర్మాత. త్వరలో సినిమా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా 'అ ఆ ఇ ఈ ఉ ఊ..' అంటూ సాగే ఈ సినిమాలోని గీతాన్ని మేకర్స్ విడుదల చేశారు. రాంబాబు గోసాల రాసిన ఈ గీతాన్ని గోపీసుందర్ స్వరపరచగా, రాహుల్ సిప్లిగంజ్ ఆలపించారు. ' 1980నాటి కాలంలో విద్యార్థి నాయకుడిగా, అన్యాయాలను ఎదుర్కొనే శక్తిగా ఎదిగిన జితేందర్‌రెడ్డి గురించి ఈ ప్రపంచానికి తెలియాలి.



## ఎర్ర చీరలో మతిపోగొడుతున్న ప్రియమణి

# కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి

## కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి అక్షిత ప్రతినిధి

పాలకుర్తి మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్ లో సోమవారం నాడు స్థానిక శాసనసభ్యులు యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యశస్విని రెడ్డి మాట్లాడుతూ కడియం కావ్యను వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు , పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రేవూరి ప్రకాష్ రెడ్డి గారు, మరియు మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు శ్రీ కడియం శ్రీహరి గారు, వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్ నాగరాజు గారు, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు గారు, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గారు, మాజీ ఎంపీ పసునూరి దయాకర్ గారు, వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ గారు, ఏఐసీసీ బీసీ సెల్ అధ్యక్షుడు కత్తి వెంకటస్వామి గారు, మరియు ఎంపీ ఆనంద్ గారి దంపతులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, వివిధ హోదాల్లో చైర్మన్ లు, వైస్ చైర్మన్ లు, వైస్ ఎంపీపీలు, వివిధ మండలాల అధ్యక్షులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, యూత్ నాయకులు, సోషల్ మీడియా ఇన్చార్జిలు, ముఖ్య నాయకులు, ఇతర నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వారి మెట్ల మార్గం పరిశీలించిన ఆలయ ఈవో



యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :

యాదాద్రి ఆలయంలో దశలవారీగా చర్యలు, ఆలయ ఈవో భాస్కర్ రావు బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి భక్తులకు కావాల్సిన వివిధ సౌకర్యాలు మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించారు ఆలయ అధికార యంత్రాంగం,యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి మెట్ల ద్వారా నడుచుకుంటూ యాదాద్రి ఆలయ ఈవో భాస్కరరావు కొండ క్రిందికి చేరుకున్నారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. మరియు ప్రతిరోజు మెట్ల మార్గంలో శుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా శానిటేషన్ విభాగానికి ఆదేశించడం అయినది...


# తాగు నీటి వాల్స్ వద్దే మూత్ర విసర్జన

### బహిరంగ ప్రదేశంలోనే మూత్ర విసర్జన

### ఈ ప్రాంతంలో మూత్ర విసర్జన చేయకూడదని బోర్డు ఏర్పాటు చేయాలి

నాగార్జునసాగర్, అక్షిత ప్రతినిధి :

పైలాన్ కాలనీలోని నీటిని పంపిణీ చేసే త్రాగునీటి వాల్స్ వద్ద కొందరు ఆకతాయిలు ఏదేచ్ఛగా మూత్రం విసర్జన చేస్తున్నారు దీంతో ఈ ప్రాంతంలో తీవ్ర దుర్వాసన వెదజల్లుతుంది. పైలాన్ కాలనీలో నీ సంఘమిత్ర సమీపంలో ప్రధాన రోడ్డుపై ఉన్న నీటి వాల్ వద్ద మూత్రశాలుగా మార్చి బహిరంగ ప్రదేశాల్లో మూత్ర విసర్జన చేస్తూ తీవ్ర దుర్వాసనతోప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారు పలువురు వాపోతున్నారు. ఈ ప్రాంతంలో బస్సులు ఎక్కడం కోసం వచ్చే మహిళలు సైతం దుర్వాసన వల్ల ఇబ్బంది కలుగుతుంది. కొన్ని వీధులకు త్రాగునీటిని పంపిణీ చేసే గేటు వాసు వద్ద బహిరంగంగా కొందరు మూత్ర విసిద్దన చేస్తూ దుర్వాసనలకు నిలయంగా మారింది వాటర్ సప్లై సిబ్బంది కాలనీలో వాటర్ విడుదల చేయాల్సినప్పుడు ఎప్పుడు పడితే అప్పుడు గేట్ వాల్స్ ను ఓపెన్ చేయాల్సి ఉంటుంది .ఫిల్టర్ హౌస్ సిబ్బంది అక్కడ గేట్ వాసు తిప్పడం కోసం గేట్ వాసు వద్ద సిబ్బందికి చాలా ఇబ్బందికర వాతావరణం ఉంటుందని పలువురు వాపోతున్నారు. కొందరికి ఈ ప్రాంతంలో మూత్ర విసర్జన చేయవద్దు అని చెప్పిన కొందరు ఆకతాయిలు ఎదేచ్ఛగా బహిరంగ ప్రదేశంలో మూత్ర విసర్జన చేస్తూ ఇబ్బందికర వాతావరణం కల్పిస్తున్నారు నందికొండ మున్సిపాలిటీ సిబ్బంది తక్షణమే స్పందించి ఈ వాటర్ వాల్ వద్ద ఎవరు మూత్ర విసర్జన చేయకుండా బోర్డు ఏర్పాటు చేసి చర్యలు చేపడితే చాలా బాగుంటుందని పలువురు కోరుతున్నారు.



# సీతారామ చంద్రస్వామి కళ్యాణానికి సకల ఏర్పాట్లు











## సమాచార పౌర సంబంధాల శాఖ, దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు

భద్రాద్రి, అక్షిత ప్రతినిధి :

సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి భద్రాచలానికి పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచార పౌర సంబ ంధాల శాఖ, దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు తెలిపారు. సోమవారం భద్రాచలంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు జరుగనున్న మిథిలా స్టేడియంలో ఏర్పాట్లును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత వైభవోపేతంగా ఎక్కడా లేని విధంగా సీతారాముల వారి కళ్యాణం జరిగేటువంటి పవిత్ర స్థలం మన భద్రాచలం పుణ్యక్షేత్రమని అన్నారు. ఈ క్షేత్రంలో కొన్ని దశాబ్దాల తరబడి స సీతారాముల వారి కళ్యాణం ఆనవాయితీగా జరుగుతున్నదని తెలిపారు. కళ్యాణ మహోత్సవాన్ని ప్రత్యేకంగా కానీ పరోక్షంగా వీక్షించిన భక్తులకు ఎంతో పుణ్యం వస్తుందని వేదాల్లో చెప్పడం జరిగిందని అన్నారు. పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున పూర్తి స్థాయిలో భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మంచినీరు, చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు కళ్యాణ వేడుకలు వీక్షించేందుకు మొత్తం 24 సెక్టార్లు ఏర్పాటుతో పాటు ప్రతి సెక్టార్ లో ఎల్ ఈ డి టివిలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కల్యాణ వేడుకలకు విచ్చేయు భక్తుల సౌకర్యార్థం లో అందుబాటులో ఉన్నాయని భక్తులు టికెట్లు కొనుగోలు చేసుకోవచ్చని అన్నారు. స్వామి వారి కళ్యాణ వేడుకలు వీక్షించి జన్మ జన్మల పుణ్యాన్ని పొందాలని భక్తులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పిఓ ప్రతిక్ జైన్, దేవస్థానం ఈ ఓ రమాదేవి, ఏఈఓలు రవీందర్, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశం విజయవంతం చేయాలి.. ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ ఎన్నికల సన్నాహకానికి మిర్యాలగూడ నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం ఈనెల 16న మంగళవారం సాయంత్రం 4 గంటలకు మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఇష్టగోష్టిగా మాట్లాడుతూ సమావేశానికి ముఖ్య అతిథులుగా నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి నల్గొండ ఇన్చార్జి మంత్రి, తుమ్మల నాగేశ్వరరావు, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ హాజరు కానున్నారన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, మున్సిపల్ చైర్మన్, పిఎసిఎస్ చైర్మన్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ ఎంపీపీలు, వైస్ పిఎసిఎస్ చైర్మన్ లు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు, మాజీఉప సర్పంచ్లు, మాజీ వార్డు మెంబర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ అధిక సంఖ్యలో సకాలంలో సమావేశానికి హాజరు కావాలన్నారు. జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి నిర్వహించే సలహాక సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు.



# పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయండి...ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి...



కోదాడ అక్షిత ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయండి అని ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి సోమవారం అన్నారు. పట్టణంలోని డేగ బాబు ఫంక్షన్ హాల్లో ఈనెల 18న నిర్వహిస్తున్న పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశ ప్రాంగణం డేగ బాబు ఫంక్షన్ హాల్ ను పరిశీలించి మాట్లాడారు. సన్నాహక సభకు వేలమంది కార్యకర్తలు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి డెలిగేట్స్ సీనియర్ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ పారసీతయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు ఎంపీపీ మల్లెల రాణి మోతే కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ రెడ్డి గంధం యాదగిరి కర్రి సుబ్బారావు డేగ కొండయ్య, వెంకటాచారి పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న గుడిని పునర్ నిర్మిస్తా : ఎస్ఆర్ఆర్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి అక్షిత ప్రతినిధి

మండలంలోని వెంకటేశ్వర పల్లి గ్రామ ఎస్సీ కాలనీలో శిథిలావస్థలో ఉన్న ముత్యాలమ్మ గుడిని చూసి చలించిపోయిన ఎస్ఆర్ఆర్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆ గుడిని పునర్నిర్మించడానికి కావలసిన సామాగ్రిని ఇతర సదుపాయాలన్నింటినీ సమకూర్చి ఆర్థిక సహాయాన్ని అందిస్తానని సోమవారం రోజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ సురేందర్ రాథోడ్ నాయక్ ఎంపిటిసి గోవింద నాయక్ భూక్య విజయ్ కుమార్ అమ్మిరెడ్డి మాజీ ఉపసర్పంచ్ యాకూబ్ రెడ్డి సుధాకర్ రెడ్డి దరియా తండా గ్రామ పార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తేజ సంతోష్ నాయక్ తజాత్ రవీందర్ కాలనీకి చెందినటువంటి కాలనీవాసులు గుడిని త్వరగా పునర్నిర్మించాలని వేడుకున్నారు

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## రామన్నపేట అభివృద్ధికి కృషి చేస్తా



వార్త 7లో



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

మంగళవారం, 16 ఏప్రిల్ 2024 పేజీలు : 8

# వృధాగా నీటి తొట్లు

వార్త 2లో



- తాగు నీటి కోసం అల్లాడుతున్న మూగజీవులు
- అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవాలని రైతుల ఆవేదన
- ఇప్పుడే భారీగా పెరిగిన ఎండలు ...
- వేసవికాలంలో నీటి కొరత ఏర్పడే అవకాశం

గత ఏడాది వర్షాలు తక్కువగా ఉండడంతో ప్రస్తుతం నీటి ఎద్దడి మొదలైంది. ఏప్రిల్ లోనే ఎండలు దంచి కొడుతుండడంతో వేసవిలో ఇంకా నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని పలువురు అంటున్నారు .గ్రామాలలో నీటి కొరత ఏర్పడితే ప్రజలు రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు చేస్తారు. కానీ మూగజీవాలు తమ కడుపును మార్చుకొని ఎవరికి చెప్పలేక దిక్కుతోచని స్థితిలో ఉండిపోతున్నాయి.

అక్షిత న్యూస్ మాడుగులపల్లి:



## స్మార్ట్ కిడ్జ్ లో ఆనందోత్సవాలతో గ్రాడ్యుయేషన్ డే

వార్త 8లో



వార్త 4లో

## ఈనెల 18 నుండి 25 వరకు ఎంపి ఎన్నికల నామినేషన్ల స్వీకరణ



## అణగారిన జీవితాలకు అక్షరధారులు అంబేద్కర్-పూలే

వార్త 8లో



## ఆదర్శ కమ్యూనిస్టుగా లింగమ్మ సేవలు చిరస్మరణీయం

వార్త 2లో

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి



వార్త 2లో



## నిరాహార దీక్ష చేయుటకు అనుమతి ఇవ్వాలని వినతి...

వార్త 8లో


# వృధాగా నీటి తొట్లు

## త్రాగు నీటి కోసం అల్లాడుతున్న మూగజీవులు

## అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవాలని రైతుల ఆవేదన

## ఇప్పుడే భారీగా పెరిగిన ఎండలు ...

## వేసవికాలంలో నీటి కొరత ఏర్పడే అవకాశం






**అక్షిత న్యూస్ మాడుగులపల్లి:**

గత ఏడాది వర్షాలు తక్కువగా ఉండడంతో ప్రస్తుతం నీటి ఎద్దడి మొదలైంది. ఏప్రిల్ లోనే ఎండలు దంచి కొడుతుండడంతో వేసవిలో ఇంకా నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని పలువురు అంటున్నారు .గ్రామాలలో నీటి కొరత ఏర్పడితే ప్రజలు రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు చేస్తారు. కానీ మూగజీవాలు తమ కడుపును మార్చుకొని ఎవరికి చెప్పలేక దిక్కుతోచని స్తితిలో ఉండిపోతున్నాయి. గతంలో మూగజీవాల కోసం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో నీటితోట్లను నిర్మించారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో నాణ్యత లోపం వలన పగుళ్లు ఏర్పడి నీళ్లు ఉండే పరిస్థితి లేదు .గత ఐదు సంవత్సరాలుగా వీటిలో నీళ్లు పెట్టిన పాపాన పోలేదంటే పర్యవేక్షణ ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు .మండల పరిధిలోని తోపుచర్ల గ్రామంలో నాలుగైదు నీటితోట్లు ఉన్నా ఒక్క తొట్టిలో కూడా చుక్క నీరు లేదు. దీంతో పశు జీవాలు నీళ్లు లేక అల్లాడుతున్నాయి. అక్కడక్కడ ఉన్న బోర్ల వద్దకు రైతులు రానీయకపోవడంతో మూగజీవాలు అల్లాడుతున్నాయని రైతులు , కాపరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .మనుషులైతే ఫిర్యాదులు ,ధర్నాలు, దౌర్జన్యాలు చేస్తారు కానీ మూగజీవాలు ఎలా తమ దాహం బాదను ఎలా తెలుపగలవు అని జంతు ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నల్గొండ జిల్లా మాడుగుల పల్లి మండలం లోని గంద్రవానిగూడెం, తోపుచర్ల ,పాములపాడు, బొమ్మకల్ ,కనేకల్ ,ధర్మాపురం, మాచనపల్లి నిరుపయోగంగ ఉన్నాయి ఇంకా కొన్ని గ్రామాలలో వాటి నిర్మాణం లేకుండా కూల్చివేయడం జరిగింది. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఉన్న నీటి తొట్లకు మరమ్మత్తులు చేయించి లేని చోట కొత్తవి నిర్మించి మూగజీవాల దాహార్తిని తీర్చాలని రైతులు జంతు ప్రేమికులు వేడుకుంటున్నారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## మోడీ ప్రభుత్వమే ప్రజలకు శ్రీరామరక్ష

## పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి




**కోదాడ అక్షిత ప్రతినిధి**

పార్లమెంటు ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేంద్రంలో మళ్ళీ బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని నల్గొండ పార్లమెంటు అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు.సోమవారం కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై, 23వ వార్డులో గడప,గడపకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను పంచుతూ రాబోవు ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు భారతీయ జనతా పార్టీకి వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. దేశ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని బిజెపి శ్రేణులు, కార్యకర్తలు ప్రతి గడపకు సంక్షేమ పథకాలను తీసుకువెళ్లి భాజపా గెలుపు కొరకు అహర్నిషలు కృషి చేయాలి అన్నారు. దేశంలో మరోసారి బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. అనంతరం వసంతపురం మాజీ సర్పంచ్ డాకు నాయక్ తో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులను బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కనగాల. నారాయణ, సీనియర్ నాయకురాలు నూనె. సులోచన, కో కన్వీనర్ బొలిశెట్టి. కృష్ణయ్య,వంగవీటి. శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్,అంజి యాదవ్, కోదాడ పట్టణ అధ్యక్షుడు సాతూలూరి.హనుమంతరావు, బిజెపి సీనియర్ నాయకులు యాద. రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఓరుగంటి పురుషోత్తం, పట్టణ ప్రధాన కార్యదర్శి దుగ్గి వెంకటేష్ మునగ నరేష్ పిడతల శంకర్ విశ్వనాథ్ మతిన్,మునగాల. శ్రీను,మండలాల పార్టీ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్, శ్రీను, నాయక్,వెంకటేశ్వర్లు, నరేష్,లక్ష్మణ్, లక్ష్మి, సత్యనారాయణతదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ కమ్యూనిస్టుగా లింగమ్మ సేవలు చిరస్మరణీయం

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

**సూర్యాపేట, అక్షితప్రతినిధి:**

ఆదర్శ కమ్యూనిస్టుగా కప్పల లింగమ్మ సేవలు చిరస్మరణీయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు శ్లాగించారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన కప్పల లింగమ్మ సంతాపసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల మహిళా ఉద్యమ నాయకురాలుగా లింగమ్మ నాడు సత్వరమే స్పందించి పోరాటాలు చేసి ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని కొనియాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ తరపున నాడు జరిగిన అనేక ప్రజా ఉద్యమాలకు లింగమ్మ పునాది లాంటి వారిని వివరించారు. సమస్య ఎక్కడ ఉంటే అక్కడ ప్రత్యక్షమై సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన లింగమ్మ నాటి నేటి తరానికి ఆదర్శవంతురాలని తన జీవితమంతా నిస్వార్థంగా ప్రజాసేవకు అంకితమైన లింగమ్మ ఆశయ సాధన కోసం ప్రతి కమ్యూనిస్టు పునరంకితం కావాలని సాంబశివరావు పిలుపునిచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకట రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన లింగమ్మ చేసిన సమరశీల పోరాటాలను గుర్తు చేశారు. కామ్రేడ్ కప్పల లింగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఇంకా ఈ సంస్మరణ సభలో సిపిఐ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్న చంద్రశేఖర్, పల్లె నరసింహ ఉస్తల సృజన జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, నెలికంటి సత్యం,అనంతుల మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, చామల అశోక్, బిజెపి నాయకులు జుట్టు కొండ సత్యనారాయణ, బండారు ధనుంజయ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా శాంతి సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి రఘుపాల్ రెడ్డి, నాగేశ్వరరావు, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లేరు వీరస్వామి ప్రముఖ పాతికేయలు డేగల జనార్ధన్ నిమ్మల ప్రభాకర్, బానోత్ అమృనాయక్ రాజారాం లింగమ్మ కుమారులు ప్రముఖ న్యాయవాది కేవీయల్ , ప్రముఖ జర్నలిస్ట్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోల్లను ప్రారంభించాలి

**చేర్యాల,ఏప్రిల్ 15 అక్షిత ప్రతినిధి:**

గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు తప్ప, ధాన్యం కాంటాలు కొనుగోలు ప్రారంభించలేదని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఆమాలీలకు అన్ని వసతులు కల్పించి ధాన్యము కొనుగోలు కాంటాలు ప్రారంభించాలని సిపి(ఐ)ఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపి(ఐ)ఎం పార్టీ బృందం చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకట మావో మాట్లాడుతూ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత అధికారులు ప్రారంభించి నేటికీ 15 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు ధాన్యం కొనుగోలను ప్రారంభించడం లేదని, కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం నిండుగా వచ్చాయని, రైతులు ధాన్యాన్ని ఆరబోసుకొని మ్యాచర్ వచ్చినప్పటికీ రైతుల ధాన్యాన్ని కాంటా పెట్టడం లేదని వెంటనే కొనుగోల్లను ప్రారంభించాలని అన్నారు. రైతుల ధాన్యాన్ని వెంట వెంటనే కాంటా పెట్టించి కొనుగోళ్లను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.

# వేసవిలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలి

## వ్యవసాయానికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలి

## త్రాగునీరు ప్రజలకు ఇబ్బంది కలకండ అందించాలి

## మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపి శ్రీవిద్యరాజు




**అక్షిత న్యూస్ మాడుగులపల్లి :**

వేసవిలో మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని మండల ప్రజల దాహార్తిని తీర్చి త్రాగునీటి సమస్య లేకుండా చేయాలని, రైతులు అధికమొత్తంలో సాగుచేసిన పామయిల్ తోటల సాగుకు నిరంతరాయంగా విద్యుత్ ను సరఫరాచేయాలని ఎంపిపి పోకల శ్రీవిద్యరాజు, జెడ్పి కో అప్షన్ సభ్యుడు మహమ్మద్ మోసిన్ అలీ లుఅన్నారు. మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సోమ వారం ఎంపిపి పోకల శ్రీవిద్యరాజు అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వశాఖలఅధికారులు తమ తమశాఖలకు చెందిన అభివృద్ధి నివేదికలను సమావేశం ముందు చదివివినిపించడంజరిగింది. గ్రామాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించి అందుబాటులో ఉండి ప్రజల సమస్యలుపరిష్కరించేందుకు కృషిచేయాలనీ వైస్ఎంపిపిసూదిరెడ్డి సుమలత కోరారు. కేంద్రరాష్ట్ర ప్రభు త్వాలు అందిస్తున్న నిధులతో గ్రామా లలో చేపట్టిన పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పనులలో నాణ్యతప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ కో అప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి సమావేశం దృష్టి కి తీసుకోనివచ్చారు. మండలంలో వివిధగ్రావ ాలకుమంజూరైన నిధులతో విద్యుత్ పునరుద్ధరణ పనులను చేపట్టి వినియోదరులకు మేరుగైన విద్యుత్ సేవలుఅంది ంచా లనిపాముల పాడుఎంపిట "సియాతంకళింగా" ఒడ్డిప్రస్థావించారు. వేసవిలో పశు వులకు, పక్షులకు త్రాగునీటిని అందించేందుకు నీటితోట్టెలను ఏర్పాటుచేయాలని, నిరూపయోగంగా ఉన్నటువంటి చేతిపంపులను వినియోగంలోకి తీసుకోనివచ్చి త్రాగునీటి అందించాలని తోపుచర్ల ఎంపిటిసి కత్తి కనకరెడ్డి లుకోరారు. ఈసమావేశం లో ఎంపిడిఓ తిరుమల స్వామి, ఎంపిటిలు వెన్న గోవర్ధనమ్మ, కొత్త దశరథ, జిల్లా రేణుక, బట్టు రాధమ్మ ,పంచాయితీ రాజ్ ఎఈ రాచూరి నరేష్, గ్రామీణత్రాగునీటి సరాఫరా రవికిరణ్, విద్యుత్ ఏఈ మణిదీప్, వ్యవసాయ శాఖల సైదా నాయక్, అధికారులు మండల విద్యాధికారి బాలాజీ నాయక్, వైద్య అధికారు లు డా. సత్యనారాయణ, డా. సుచరిత, డా. ప్రియాంక, డా. ఫిర్దోస్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ రేణుక, ఎన్ఆర్ఈజిఎస్ ఇంజనీర్ బాలునాయక్, ఐకేపీ ఎపిఎం అనూక్, అంగన్వాడీ సూపర్ వైజర్లు రజిని, నాగమణి మూసిప్రాజెక్ట్ లతిఫ్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ బూత్ కమిటీ సమావేశంలో పాల్గొన్న మియాపూర్ డివిజన్ నాయకులు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

చేవెళ్ళలోకసభ పరిధిలోని శేరిలింగంపల్లి సెగ్మెంట్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ సమావేశం ను సోమవారం రోజు మియాపూర్ నరేన్ గార్డెన్స్ లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమముకు చేవెళ్ళలోకసభ ఇంచార్జ్ వేం. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యకర్తలు అంకిత భావంతో పనిచేస్తేనే నేడు పదేళ్ళు అధికారంలో లేకున్నా 4నెలల క్రితం అధికారము లోకి రావడంలో ముఖ్య పాత్ర కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల కృషియే అని నొక్కి వక్కాణించారు. నగరం కి గుండెకాయ లాంటి చేవెళ్ళ పార్లమెంట్ సీటును కైవసం చేసుకుని తీరాలని దానికి బూత్ కమిటి సభ్యులు అహర్నిశలు కృషి చెయ్యాలని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లడుతూ ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అనునిత్యం తపించే పార్టీ అని ఈ చేవెళ్ళ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎం.బి.సి చైర్మెన్ జరిపేటి జైపాల్ మాట్లడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి విజయం కోసం నాయకులు, కార్యకర్తలు, మహిళమతల్లులు కృషి అమోఘం, అద్భుతం అని తప్పకుండా సమిష్టి కృషితో చేవెళ్ళ పార్లమెంట్ లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం అని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి సాంబశివ రావు, కవిరాజ్ తలారి, పోచయ్య, పత్తి ప్రవీణ్ కుమార్, కొండా అశోక్, నవీన్ , దోర్నాల రవికుమార్ గౌడ్ లు పాల్గొన్నారు.

# నామినేషన్‌ల సమర్పణపై అవగాహన అవసరం

## ఏఆర్ఓ ,బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

**వరంగల్, అక్షిత బ్యూరో:**

లోక్ సభ ఎన్నికల నిర్వహణ వేళా నామినేషన్ ల సమర్పణ పై అవగాహన అవసరం అని ఏఆర్ఓ /బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో 106-వరంగల్ (తూర్పు) నియోజక వర్గ పరిధి లోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏఆర్ఓ/ బల్దియా కమిషనర్ నామినేషన్ ల దాఖలు పై అవగాహన కలిగించారు. ఈ సందర్భం గా ఏ ఆర్ ఓ మాట్లాడుతూ త్వరలో నిర్వహించనున్న 15-వరంగల్ లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో నాలుగో విడత లో భాగంగా రాష్ట్ర పరిధి లో నిర్వహించనున్న ఎన్నికల నామినేషన్ ప్రక్రియ లో భాగం గా ఈనెల 18న నామినేషన్ ల ప్రక్రియ ప్రారంభమయి 25 తో ముగుస్తుందని, నామినేషన్ సమర్పించే క్రమంలో అభ్యర్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయా రాజకీయ పార్టీలు విధి విధానాలను పాటించాలని, నామినేషన్ లను సూచించిన తేదీల్లో ఉ. 11 నుండి 3 గం. లోగా అందజేయాల్సి ఉంటుందని, నామినేషన్లను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ /జిల్లా ఎన్నికల అధికారి/ రిటర్నింగ్ ఆఫీసర్ స్వీకరిస్తారని, 15-వరంగల్ లోక్ సభ స్థానం ఎస్ సి లకు రిజర్వ్ అయినందున నామినేషన్లు దాఖలు చేయు అభ్యర్థులు సంబంధిత మండల తహశీల్దార్ చే ధృవీకరించిన కుల ధ్రువీకరణ పత్రం తోపాటు నామినేషన్ రుసుము రూ.12,500 చెల్లించాల్సి ఉంటుందని, ఎన్నికల్లో పోటీ చేయాలని భావించే ఇతర ప్రాంతాలకు చెందిన ఎస్ సి వర్గానికి చెందిన అభ్యర్థులు నామ పత్రాలు దాఖలు చేయాలనుకుంటే సంబంధిత కుల ధ్రువీకరణ తో పాటు ఓటరు జాబితాలో వారి పేరు ఉండి రిటర్నింగ్ అధికారి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిచే ఓటరు సర్టిఫికేషన్ ధృవీకరణ పొందాల్సి ఉంటుందని, నామినేషన్ కు చివరి రోజైన( 25వ తేదీన) మ.3 గం.ల తర్వాత ఏలాంటి నామినేషన్లు స్వీకరించడం జరగదని, నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు ఐదుగురిని మాత్రమే లోనికి అనుమతించడం జరుగుతుందని, ఎన్నికలు ముగిసే వరకు (ఎన్నికల ప్రవర్తన నియమావళి) మోడల్ కోడ్ ఆఫ్ కండక్టర్ అమలులో ఉంటుందని, ఎన్నికల సంఘం సూచించిన నిబంధనను తూచా తప్పకుండా పాటించాలని, 106-వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలో క్రిటికల్ పోలింగ్ స్టేషన్ ల వివరాలు సెక్టార్ల వారి వివరాలు పోలింగ్ కేంద్రాల వివరాలు వెబ్ కాస్టింగ్ సంబంధిత అంశాలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఏ ఆర్ ఓ తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో తహసిల్దార్లు మహమ్మద్ ఇక్బాల్ నాగేశ్వరరావు తో పాటు పార్టీల ప్రతినిధులు జన్ను అనిల్ బి ఎస్ పి రవి బిఆర్ఎస్ బాకం హరిశంకర్ బీజేపీ దాసరి రాజేష్ కాంగ్రెస్ తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం రూరల్ మండలం కరుణగిరి కేంద్రియ విద్యాలయం వద్ద ఖాళీ మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు అల్లె సాయికిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటీపీబీఎల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటును ఖమ్మం నగర అధ్యక్షులు పిసిసి సభ్యులు మహమ్మద్ జావిద్ మరియు ఆర్ జీపి ఎస్ రాష్ట్ర ఇంఛార్జి కిరణ్ ముగబసవ్ లు టాస్ వేసి మొదటి మ్యాచ్ను ప్రారంభించారు. అనం తరం క్రీడాకారులను పరిచయం చేసుకుని కాసేపు బ్యాటింగ్ చేసి నిర్వాహకులను ఉత్సాహపరిచారు. క్రీడలలో గెలుపు ఓవటములు సహజమని గెలుపును స్ఫూర్తిగా తీసుకుని క్రీడలలో ముందుకు వెళ్లాలన్నారు. యువత విద్యతో పాటు క్రీడలలో కూడా ముందుండాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో 48 వ డివిజన్ అధ్యక్షులు బోజెడ్ల సత్యనారాయణ మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ జహీర్ ఆరీఫ్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 18 నుండి 25 వరకు ఎంపి ఎన్నికల నామినేషన్ల స్వీకరణ

## -జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఈ నెల 18 గురువారం నుండి నామినేషన్లను స్వీకరించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు.సోమవారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి సమావేశం ఏర్పాటుచేసి నామినేషన్ల ప్రక్రియపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18 నుండి 25 వరకు నామినేషన్ల స్వీకరణ ఉన్నట్లు ఈ నెల 21 న ఆదివారం మినహాయించి మిగతా 7 రోజులు ఉదయం 11.00 గంటల నుండి మ. 3.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. నామినేషన్ వేయడానికి వచ్చు అభ్యర్థికి సంబంధించి 3 వాహనాలు మాత్రమే అనుమతించబడునని మిగతా వాహనాలు 100 మీటర్ల దూరంలో ఉండాలని ఆయన అన్నారు. నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నామినేషన్లు స్వీకరించనున్నట్లు రిటర్నింగ్ అధికారి చాంబర్ లో ఒకేసారి ఐదుగురికి మాత్రమే అనుమతి ఉందని ఆయన తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఒక ప్రపోజర్ గుర్తింపు పొందని పార్టీలు స్వతంత్ర అభ్యర్థులకు 10 మంది ప్రపోజర్లు ఉండాలన్నారు.పోటీ చేయు అభ్యర్థులు దేశంలో ఎక్కడైనా ఓటు హక్కు కలిగి ఉండవచ్చని ప్రపోజర్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో ఓటుహక్కు కలిగి ఉండాలని ఆయన అన్నారు. బ్యాలెట్ పేపర్ లో ముద్రణకు చిహ్నాలు ఎన్నికల సంఘం నుండి వస్తాయని ఫోటోల విషయంలో అభ్యర్థులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ నెల 26 న అదే ఛాంబర్ లో స్క్రూటినీ ప్రక్రియ చేపట్టబడుతుందని ఆయన తెలిపారు.ఈ నెల 29 వరకు ఉపసంహరణ కు గడువు వున్నట్లు ఆయన అన్నారు. అభ్యర్థులకు కలెక్టరేట్ లో సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసి లేటెస్ట్ నామినేషన్ పత్రం ప్రింట్ అఫిడవిట్ పత్రాలను అందుబాటులో ఉంచినట్లు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.నామినేషన్ ఫారం-2ఏ లో అఫిడవిట్ ఫారం-26లో సమర్పించాలన్నారు. అఫిడవిట్ లో అన్ని కాలమ్ లు పూర్తి చేయాలన్నారు. అభ్యర్థులు ఎన్నికల ఖర్చు విషయమై తాజా బ్యాంక్ ఖాతాలు తెరవాలని ఎన్నికల సంబంధ లావాదేవీలన్ని ఈ ఖాతా ద్వారానే జరపాలని ఆయన అన్నారు.అభ్యర్థి కి రూ. 25 వేలు సెక్యూరిటీ డిపాజిట్ ఎస్సి ఎస్టీ అభ్యర్థులు అయితే రూ. 12 వేల 5 వందలు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. అన్ని రకాల అనుమతుల కొరకు సువిధ సింగిల్ విండో ద్వారా దరఖాస్తులు చేయాలని దరఖాస్తు 48 గంటల ముందస్తుగా చేయాలని ఆయన అన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా పాటించాలన్నారు. నామినేషన్ స్వీకరణ చెక్ లిస్ట్ అందజేసి దాని ప్రకారం సిద్ధం చేసుకోవాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్ యువరాజ్ జెడ్పి సిఇఓ వినోద్ డిటిఓ సత్యనారాయణ ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు బిఎస్పీ పార్టీ ప్రతినిధి బి బాలరాజు బిజెపి పార్టీ ప్రతినిధి జివిఎస్ఆర్ఏ విద్యాసాగర్ సిపిఐ (ఎం) పార్టీ ప్రతినిధి వై విక్రం ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎన్. సత్యంబాబు బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చీకటి రాంబాబు టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు కృష్ణ ప్రసాద్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అందరి ఆరాధ్యుడయ్యారు. అంబేద్కర్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణ దళిత సేన వ్యవస్థాపకులు, అంబేద్కర్ ఫెలో షిప్ అవార్డు గ్రహీతలు జన్ను అనిల్ కుమార్, కొత్తూరి యాకేందర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత,డా బి ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుక సి,కి,ఎం కాలేజీ ప్రధాన కూడలిలో ఘనంగా నిర్వహిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 13వ డివిజన్ కార్పొరేటర్ సురేష్ జోషి, ఒయాసిస్ విద్యా సంస్థల అధినేత, డా జన్ను పరంజ్యోతి విచ్చేసారు. తదనంతరం వారు మాట్లాడుతూ అంటరానితనంపై ఎక్కుపెట్టిన ఆయుధం.. దురహంకారంపై గొంతెత్తిన స్వరం.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్. ఈ రోజు ఆయన 133వ జయంతి. 1891లో ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని అంబవాడేలో తల్లిదండ్రులు.. రాంజీ మలోజీ సాక్పాల్, భీమాబాయ్‌లకు జన్మించారు. పూర్తి పేరు భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్. చదువుకోవాలన్నా.. మంచినీళ్ళు తాగాలన్నాకులమే అడ్డుగా నిలబడింది. ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. సమాజంలో వర్ణ, వర్గభేదాలు ఉండొద్దని రాజ్యాంగాన్ని ప్రత్యేకంగా రూపొందించారు. ఎందరికో ఆరాధ్యుడయ్యారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదు.. అందరి వాడన్నారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ జన్ను పూర్ణప్రసన్న,ఎండి.అయూబ్,టీచర్ వేణు, జన్ను విజయ్ కుమార్, సామజికవేత్త డా, పాలడుగుల సురేందర్,గిన్నారం రాజు, డౌడు విజయరావు, సిలువేరు నగేష్, ఎంకే.బాబు, ఆశీర్వాదం, గణిపాక క్రాంతి, పోగుల రాము,జన్ను శ్రీను, చేతల్ల రాహుల్ జన్ను రంజిత్,మాదాసి రాజు, జన్ను సురేష్,పెండ్యాల కిషన్,షామల భాస్కర్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు జూన్ 5 కల్లా పూర్తి చేయాలి

**576 పాఠశాలలో కమిటీల ఏర్పాటు.**

**ధాన్యం కొనుగోళ్లు వేగం పెంచాలి.**

**జిల్లా కలెక్టర్ .ఎస్. వెంకట్రావు**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

జిల్లాలోని 584 అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులను జూన్ 5వ తేదీ కల్లా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. సోమవారం సూర్యాపేట మండలం లోని భాషా నాయక్ తండ గ్రామంలో గల. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న పనులను కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో గుర్తించబడిన 584 ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు చదువుకోవాలని ఉద్దేశంతో వసతుల కల్పన కోసం త్రాగునీరు, విద్యుత్తు, మైనర్ బాలికల టాయిలెట్స్ ,సుందరీకరణ పనులు నిర్దేశించిన సమయంలోపు పూర్తి చేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేసిన పాఠశాలలో సంబంధిత కమిటీ సభ్యులతో కలిసి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో 576 పాఠశాలలో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే 555 పాఠశాలల కమిటీలు బ్యాంకు ఖాతాలను ప్రారంభించారని, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రైమరీ అగ్రికల్చరల్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీవారు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు .రైతుల కొరకు వేసిన చలవ పందిళ్ళను పరిశీలించి అసంతృప్తిని వ్యక్తం చేశారు. తేమ శాతం యంత్రం ద్వారా రైతులకు తెచ్చిన ధాన్యాన్ని దానిలో పరిశీలించారు రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చినప్పుడు ధాన్యాన్ని మంచిగా ఆరబెట్టుకుని రావాలని సూచించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న రైతులు ఐరిష్ వల్ల చాలా ఇబ్బందులు గురవుతున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. దీని నుండి మినహాయింపు కోరవాల్సిందిగా ప్రభుత్వానికి తెలుపవలసిందిగా ఈ సందర్భంగా వారు కోరారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే వారికి కేటాయించడం మిల్లులకు రవాణా చేయాలని కలెక్టర్ ఆదేశించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ ప్రసాద్,పిఎసిఎస్ వేంకట రెడ్డి, వెంకటేష్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సస్పెండ్ అయిన నంగునూరు మండల ప్రభుత్వ ఉద్యోగులు విరే....

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

బిఆర్ఎస్ సమావేశానికి హాజరై న 106 ప్రభుత్వ ఉద్యోగుల లో ఐదుగురు మన నంగునూరు మండలం వారే ఎన్నికల కోడ్ ఉల్లంఘించి బిఆర్ఎస్ ఏం పి అభ్యర్థి వెంకటరామిరెడ్డి సిద్దిపేటలోని రెడ్డి ఫంక్షన్ హాల్ నిర్వహించిన సమావేశానికి హాజరైనందుకు 106 మంది ప్రభుత్వ ఉద్యోగులను ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మను చౌదరి సస్పెండ్ చెస్తు ఉత్తర్వులను జారీ చేసిన విషయం తెలిసిందే సస్పెండ్ అయిన నంగునూరు ప్రభుత్వ ఉద్యోగులు టెక్నికల్ అసిస్టెంట్ నాగరాజ్, కంప్యూటర్ ఆపరేటర్ గణేష్, ఏపీవో ఏ.కిషన్ , సి సి శ్రీనివాస్, ఏ పి ఎం ఆంజనే టీవీయులు సస్పెండ్ అయినా లిస్టులో ఉన్నారు. అసలే ఏప్రిల్ మే లో ఉపాధి హామీ కూలీలు ఎక్కువ పెరిగే సమయం, వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యే సమయం ఇటు ఐకెపి ద్వారా వడ్లు అమ్ముకునే రైతులకు, ఉపాధి హామీ పనిచేసే కూలీలకు అధికారులకు కొంచెం ఇబ్బందిగానే మారింది. వీరి స్థానాల లో ఇన్చార్జిల కు అప్పగిస్తారు లేక కొత్త వారికి అవకాశం ఇస్తారా వేచి చూడాల్సిందే.



# ఏప్రిల్ 17న బచ్చన్నపేటలోని మార్కండేయ స్వామి ఆలయంలో... సీతారాముల కళ్యాణం....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**





జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలోని శ్రీ శివభక్త మార్కండేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి పురస్కరించుకొని 11:30 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా జరపనున్నట్లు ఆలయ పూజారి తెలిపారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ బుధవారం రోజు ఉదయం 6 గంటలకు శ్రీ మహాగణపతి పూజ శివపార్వతులకు శ్రీ భక్త మార్కండేయ స్వామి పంచముఖ ఆంజనేయస్వామికి అభిషేక పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరుగుతున్నారు. ఉత్సవ విగ్రహాలను ఇచ్చిన దాత సుశీల లక్ష్మీనారాయణ దంపతుల పుత్రుడు ధనలక్ష్మి చంద్రమౌళిల ఆధ్వర్యంలో ఈ ఏడాది కూడా సీతారాముల కళ్యాణోత్సవం జరుపుకుందామన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కళ్యాణానికి గ్రామంలోని పద్మశాలి భక్తులతో పాటు గ్రామ భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొని కళ్యాణాన్ని తిలకించి స్వామివారి అనుగ్రహం పొందాలని ఆయన తెలిపారు...

# ఆర్జీపీఆర్ఎస్ బలోపేతానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది



## -ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్

## -జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఆర్జిపిఆర్ఎస్పై అవగాహన

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

అప్పటి కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ స్థాపించిన ఆర్ జి పి ఆర్ ఎస్ బలోపేతానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్జీపిఆర్ఎస్ జోనల్ కన్వీనర్ మహమ్మద్ జావేద్ స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో పంచాయతీరాజ్ శాఖ పరిధిలో గల ప్రజాప్రతినిధులకు ఆర్ జిపిఆర్ఎస్పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్జిపిఆర్ఎస్ రాష్ట్ర ఇంచార్జి కిరణ్ మూగభాస్ రాష్ట్ర కన్వీనర్ రాచమల్ల సిద్దేశ్వర పిసిసి సెక్రటరీ కశపాక రాజేష్ లతో పాటు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ అనేది అట్టడుగు స్థాయి ప్రజలకు వారి రాజకీయ అవకాశాలను విస్తరించడం తో పాటు పంచాయతీరాజ్ సంస్థలను స్థానిక సంస్థలలో భాగస్వామ్యం చేయడానికి ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాహుల్ గాంధీ ప్రకటించిన అధికారులను అమలపరుస్తూ ఆర్ జి పి ఆర్ ఎస్ ను బలోపేతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఆర్ జీ పి ఆర్ ఎస్ తో పంచాయతీరాజ్ ఇన్స్టిట్యూషన్స్ అర్బన్ లోకల్ బాడి ప్రతినిధులలో అధికార వికేంద్రీకరణ అక్షరాస్యత పెంపొందించడం స్థానిక స్వీయ ప్రభుత్వాల పాత్ర మరియు అధికారం గురించి పౌరులలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. దేశంలో కాంగ్రెస్ అధికారం చేపట్టగానే తెలంగాణలో ఏ విధంగానైతే ఆరుగారెంటీలను అమలుపరుస్తుందో దేశంలో కూడా ఐదు న్యాయాలను అమలుపరుస్తుందని తెలిపారు. యువ న్యాయం మహిళా న్యాయం రైతు న్యాయం శ్రామిక న్యాయం సమన్యాయం వంటి పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా ఖమ్మం జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య కార్పొరేటర్ కమర్తపు మురళి గజ్జెల లక్ష్మి రాఫిధా- ముస్తఫా రావూరి కరుణ వడ్డే నారాయణ పాల్గొన్నారు.



# సైలెన్సర్ మార్పు చేసిన ద్విచక్ర వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు




**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ద్విక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేసి అధిక అధిక శబ్దం చేస్తూ వాహనాలు నడుపుతున్న ద్విచక్ర వాహనదారులకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ట్రాఫిక్ కౌన్సిలింగ్ కేంద్రంలో ట్రాఫిక్ పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఆదేశాల మేరకు పోలీసులు చేపట్టిన తనిఖీల్లో సైలెన్సర్ మార్పు చేసి వాహనం నడుపుతున్న పోలీసులకు చిక్కిన 25 మంది ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ పోలీసులు సోమవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ లో సైలెన్సర్ మార్పు చేసి వాహనాన్ని నడపడం ద్వారా కలిగే నష్టాలతో పాటు, పోలీసులు తీసుకునే చట్టపరమైన చర్యలను ట్రాఫిక్ పోలీసులు ద్విచక్ర వాహనదారులకు వివరించారు. ఇకపై ఎవరైనా సైలెన్సర్ మార్పు చేసి ద్విచక్ర వాహనాన్ని నడిపి పోలీసులకు చిక్కితే వాహనాన్ని సీజ్ చేయబడుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్లు షుకూర్ పాషా, శ్రీధర్, నాగబాబు, కౌన్సిలింగ్ సెంటర్ ఇన్స్ స్పెక్టర్ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా పశ్చిమపేట మండల కేంద్రంలో 1998'1999 పదవ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం మండల కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు పదవ తరగతి పూర్తి 25 సంవత్సరాల అందరూ అనంతరం అందరూ ఒకే వేదికపై కలిసి తమ యొక్క మధురస్మృధులను నెమరు వేసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరికి ఒకరు తమ అనుభూతులను పంచుకున్నారు . తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు బ్రహ్మాచారి, చంద్రశేఖర్, షాబుద్దీన్, ఆంజనేయులు, రమేష్, పారిజాతంలను సన్మానించి గురు భక్తి చాటుకున్నారు. పూర్వ విద్యార్థులు ఇకపై ఎవరికి ఏ ఆపద వచ్చినా తోటి మిత్రుడు కుటుంబానికి తోచినంత తోడ్పాటు అందించాలని తీర్మానించుకున్నారు. రాబోయే రోజులలో విద్యార్థులకు తమ వంతుగా సహాయాన్ని అందిస్తూ వారి యొక్క ప్రతిభను ప్రోత్సహించడం కోసం ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు 1998 99 విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# చేవెళ్ళ పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా దీక్షతో పని చేయాలి

## వేం నరేందర్ రెడ్డి ,టీపీసీసీ ఉపాధ్యక్షులు,చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జి...






**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

చేవెళ్ళ లోకసభ పరిధి లో ఉన్న శేరిలింగంపల్లి సెగ్మెంట్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ సభ్యులందరూ సమన్వయంతో కలిసి కట్టుగా పనిచేసి చేవెళ్ళపార్లమెంట్ సీటుకాంగ్రెస్ కైవసం చేసుకోవాలని వేం నరందేర్ రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం నరెన్ గార్డెన్ నందు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి సమావేశంలో శేరిలింగంపల్లి అబజర్వర్ ,తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ,ఎంపీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ,ఎం.బి.సి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్ , నల్ల సంజీవ రెడ్డి, మహ్మద్ సాజిద్ ఆలీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ లు జానకి రామ రాజు, భాను ప్రసాద్, గొట్టిముక్కల వెంకట్ రావు,కొమరగోని సురేష్ గౌడ్, అక్తర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో బూత్ కమిటీ సభ్యుల పాత్ర కీలకమని,బూత్ స్థాయిలో పార్టీ కార్యకర్తలు పార్టీ విజయం కోసం కష్టపడి పనిచేయాలని,చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో గత 5 ఏళ్లుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ,అభివృదే ఎజెండాగా ముందుకు సాగుతున్న .డాక్టర్.జి.రంజిత్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని,ప్రతిపక్ష పార్టీల ఎత్తుగడలకు పైఎత్తులు వేస్తూ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు.ప్రజా పాలనే కాంగ్రెస్ పార్టీ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గత పాలకులు ఫార్మ్ హౌస్ లకే పరిమిత మయ్యి , ప్రజా సమస్యలను, ప్రజాస్వామ్య యుతంగా గెలిచిన ప్రజా ప్రతినిధులను పట్టించు కోలేని ముఖ్య మంత్రి కెసీఆర్ అని కానీ నేడు ప్రజాస్వామ్య విలువల కి గౌరవం ఇస్తూ నిత్యం ప్రజలకి ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్య మంత్రి సైతం ప్రజలకి అందు బాటులో ఉండే కాంగ్రెస్ ప్రభుత్వము యొక్క పనితీరు చూసి ఓటు వేయాలని శేరిలింగంపల్లి సెగ్మెంట్ నుండి లక్ష మెజారిటీ ఇచ్చి చేవెళ్ళలోకసభ అభ్యర్థి జీ.రంజిత్ రెడ్డి నిగెలుపించాలని అయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు ఎం. తిరుపతి, దోర్నాల రవికుమార్, రామచందర్ గౌడ్, సాయి, కె. కుమార్ యాదవ్, సగ్గం భిక్షపతి, కొండా అశోక్, నవీన్, ఎం. నరసింహ, పత్తి ప్రవీణ్, చింతల సురేష్ యాదవ్, రాంబాబు యాదవ్, రాఘవేంద్ర యాదవ్, ఎస్. రాజి రెడ్డి, బి.మధు, సత్యరాజ్ ముదిరాజ్, బి. శ్రీకాంత్, జె.వెంకటేష్ ముదిరాజ్, బి. వంశీ, మనోజ్, రామకృష్ణ గౌడ్ శేరిలింగంపల్లి నియోజక వర్గంలో ఉన్న డివిజన్ నాయకులు ,కార్యకర్తలు,బూత్ కమిటీ సభ్యులు, మహిళా నాయకురాలు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మేకల మృతి....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో 8 మేకలు ఒక దూడ మరణించిన సంఘటన మండలంలోని కట్కూరు గ్రామంలో చోటుచేసుకుంది. బాధిత రైతు బోయిని కనకయ్య తెలిపిన వివరాల ప్రకారం రైతు తన వ్యవసాయ బావి వద్ద షెడ్డు ఏర్పాటు చేసుకుని సుమారు పది మేకలు, పాలిచ్చే బర్రెను ఒక షెడ్ ఏర్పాటు చేసుకొని అందులో ఉంచడం జరుగుతుంది. రోజువారి లాగానే సాయంత్రం పాలిచ్చే బరేను షెడ్డు బయట మేకలను షెడ్ లోకి తోలి ఇంటికి వచ్చేవాడు. సోమవారం రోజు ఉదయం వెళ్లి చూడగా కరెంట్ షాక్ తో మేకలు చనిపోయి ఉండటంతో బోరున వినిపించారు. తన వ్యవసాయ మోటరుకు వెళ్లే సర్వీస్ వైర్ గాలి దుమారానికి వచ్చి షెడ్డు పై పడటంతో విద్యుత్ షాక్ వచ్చి మేకలు చనిపోవడం జరిగిందని తెలిపారు. బాధిత రైతును ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు పరువులు కోరారు.

# శ్రీనివాస నగర్లోఈనెల 17న జరిగే సీతారాముల కళ్యాణం తలంబ్రాల బియ్యం తయారు చేస్తున్న మహిళలు

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణంలోని శ్రీనివాస నగర్ లో గత 30 సంవత్సరములుగా తిపిరి శెట్టి రామయ్య వీధిలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహొత్సవమును వైభవంగా జరుపుకొంటున్నారు.ఈ సందర్భంగా ఈనెల 17న బుధవారం జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణానికి తలంబ్రాలను సోమవారం ఉదయం కొండ్లే రవికుమార్ చంద్రకళ నివాసం వద్ద మహిళలు శ్రీరామ నామామృతముతో మహిళలందరూ స్వామివారి తలంబ్రాలను కలిపారు. అక్షింతలు కలిపే సమయంలో శ్రీనివాస నగర్ సీతారామ నామంతో పులకించి పోయింది. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీమతి వెంపటి పద్మ మధుసూదన్ 31 వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి తిపిరి శెట్టి సుశీల రాజు యధా కళ్యాణి వంగవీటి రాధిక గుండా వాణి డోగుపర్తి హైమావతి శ్రీనివాస్ వెంపటి మీన పైడిమర్రి హరిణి చారుగుండ్ల సంధ్య వెగ్గళ%శీ% నవీన్ తేజు వరగాని కుమారి పసుమర్తి జయశ్రీ కాలింగి మాధవి గంగవరపు లీల నేరెళ్ల ఉష దేవి రెడ్డి పెద్దలక్ష్మి దేవి రెడ్డి చిన లక్ష్మి మల్లెల వరమ్మ పాల్గొన్నారు.



# నాలాల్లో డీ సిల్టింగ్ ప్రక్రియ చేపట్టండి

## బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే

**వరంగల్, అక్షిత బ్యూరో:**

నాలాల్లో డీ సిల్టింగ్ ప్రక్రియ చేపట్టి వేగవంతం గా పూర్తి చేయాలనీ బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయి పరిశీలన లో భాగం గా సోమవారం నగర పరిధి లోని పద్మాక్షి కాలనీ రోడ్ శ్యాయంపేట బొంది వాగు నాలా రైల్వే ట్రాక్ అవతలి వైపు గల ప్రాంతం మేదరి వాడ రైల్వే ట్రాక్ వెంట్స్ ప్రాంతం కీర్తి బార్ ఏరియా శాకరాసి కుంట జన్మభూమి జంక్షన్ మైసయ్య నగర్శివ నగర్ స్మశాన వాటిక ప్రాంతాల్లో కమీషనర్ పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భం గా పద్మాక్షి కాలనీ శాయం పేట వద్ద కాంట్రాక్టర్ నిలిపివేసిన స్మార్ట్ సిటీ రోడ్డు పనుల ను పరిశీలించిన కమీషనర్ వెంటనే అట్టి పనులను కొనసాగించేలా చూడాలని ఎస్ ఈ నీ ఆదేశించారు.అనంతరం వరంగల్ నగర పరిధి బొంది వాగు నాలా ను పరిశీలించి వరద ప్రభావం వల్ల ఎదురయ్యే సమస్యలను అధికారులను అడిగి తెలుసుకొని డీ సిల్టింగ్ ప్రక్రియ ప్రారంభించి నీటి ప్రవాహం నకు అడ్డంకులు లేకుండా చూడాలని , కీర్తి బార్ నుండి గవిచర్ల క్రాస్ రోడ్డు వరకు సుమారు 3 కిలో మీటర్ ల మేర నిర్మిస్తున్న స్మార్ట్ రోడ్డు పనులను వేగం గా పూర్తి చేయాలనీ అన్నారు.జన్మ భూమి జంక్షన్ సమీపం లో డ్రైన్ ను పరిశీలించిన కమీషనర్ డ్రైన్ లో పేరుకు పోయిన చెత్త ను తొలగించాలని సి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభం అయ్యే నాటికి నాలాల్లో డీ సిల్టింగ్ ప్రక్రియ పూర్తి చేసి వరద ప్రభావానికి లోను కాకుండా నీరు సాఫీగా వెళ్లి పోయేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమం లో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర సి ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ శ్రీనివాస్ డి ఈ లు రవి కిరణ్ రంగారావు శానిటరీ సూపర్ వైజర్ సాంబయ్య ఏ ఈ లు సతీష్ హబీబ్ మొజామిల్ శానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రామన్నపేట అభివృద్ధికి కృషి చేస్తా

## ఆదరించి గెలిపించండి పార్లమెంటులో ప్రజల గొంతుకనవుతా

### సిపియం అభ్యర్థి యండి జహాంగీర్

### రామన్నపేట మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం







**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

గత కొంత కాలంగా అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న రామన్నపేటను అధిక నిధులతో అభివృద్ధి చేస్తా ఆదరించి గెలిపించండని పార్లమెంటు సిపియం అభ్యర్థి యండి జహాంగీర్ ప్రజలను కోరారు. రామన్నపేట మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాత నియోజకవర్గంగా ఉన్న రామన్నపేట నుండి బలమైన ప్రజా ప్రతినిధులు లేక ప్రాంతం వెనకబడి పాలకుల నిర్లక్ష్యానికి గురైందన్నారు. యాభై సంవత్సరాల క్రితం నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి శిధిలావస్థకు చేరింది కనీసం డాక్టర్లు లేని దుర్భర పరిస్థితి నెలకొన్నది. మెరుగైన వైద్యం అందక అనేక మంది చనిపోతున్నారు. హామీలు,ఆడంబరాలే తప్ప ఆచరణ లేదన్నారు. దర్మారెడ్డి,పిలాయిపల్లి కాల్వలు దశాబ్దాలు దాటుతున్నా పాలకులు మారుతున్నా పూర్తి కావడంలేదన్నారు. ఇప్పటికీ రైతులకు కొంత మందికి పరిహారం అందలేదన్నారు. మూసీ కాలుష్యపు కోరల్లో ప్రజల భవితవ్యం చిక్కుకుంది. పండించే పంట,తినే తిండి అత్యంత ప్రమాద రసాయనాలతో నిండి ప్రజలు ప్రాణాంతక రోగాల భారిన పడుతున్నారు.ఇప్పటికీ గ్రామాల్లో రోడ్డు రవాణా వ్యవస్థ అస్థవ్యస్థంగా ఉందన్నారు. కనీసం గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించే పరిస్థితిలో పాలకులు లేరని అన్నారు. మూడు దశాబ్దాలుగా రామన్నపేట ప్రాంత ప్రజల పక్షాన నిలబడి అనేక పోరాటాలు నడిపిన నాకు పార్లమెంటు సభ్యుడిగా అవకాశం ఇస్తే రామన్నపేట ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం రాష్ట్ర కమిటి సభ్యులు పైళ్ళ ఆశయ్య,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి,డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశం,జిల్లా కమిటి సభ్యులు జల్లల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు వనం ఉపేందర్,గాదె నరేందర్, బోయిని ఆనంద్,వైస్ యంపిపి నాగటి ఉపేందర్, మామిడి వెంకట్ రెడ్డి,కందుల హనుమంతు, గౌరిగె సోములు,బావండ్లపల్లి బాలరాజు, పాల్గొన్నారు.

# అధిక వడ్డీలతో ప్రజలను వేధిస్తే కఠిన చర్యలు : ఐజీ ఏవీ రంగనాథ్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వడ్డీ వ్యాపారులు ప్రజలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మల్టీజోన్%-%1 ఐజీ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు. కొంత మంది వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీలకు రుణాలు ఇచ్చి వేధింపులకు పాల్పడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. డబ్బు చెల్లించని వారి నుంచి బలవంతంగా ఇల్లు, పొలాల పత్రాలను తీసుకుంటున్నట్టుగా ఫిర్యాదులు అందడంతో ఆదివారం రంగనాథ్ స్పందించారు.మల్టీజోన్%-%1 జిల్లాలు, పోలీస్ కమిషనరేట్ల పరిధిలో వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యక్తులు, సంస్థల ప్రాంగణాల్లో జిల్లాల ఎస్పీలు సోదాలు చేపట్టారు. ఈ మేరకు ఐజీ ఆఫీసు ప్రెస్ నోట్ వెలువరించింది. దాడుల్లో వడ్డీ వ్యాపారుల ఇండ్లు, సంస్థల నుంచి పెద్ద మొత్తంలో నగదుబంగారం, విలువైన డాక్యుమెంట్లు, చెక్కులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిని కోర్టుల్లో అందజేయడంతో పాటు డబ్బును ఇన్ కంట్యాక్స్ అధికారులకు అప్పగిస్తామని పేర్కొన్నారు. బాధితులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతోనే 3 రోజులుగా దాడులు చేపట్టామని వెల్లడించారు.

# తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

టీజీవో భవనం నందు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ సృష్టికర్త భారత రాజ్యాంగ నిర్మాత రాజ్యాంగ పితామహుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టిజివోస్ అసోసియేట్ ప్రెసిడెంట్ రమేష్ జిల్లా ట్రెజరర్ శేషు ప్రసాద్ మహిళా అధ్యక్ష కార్యదర్శులు ఉష శ్రీ సుధారాణి జిల్లా ఖజానా శాఖ అధికారి వెంటపల్లి సత్యనారాయణ జిల్లా కార్యవర్గ సభ్యులు నయీం పాషా వల్లోజీ శ్రీనివాసరావు డాక్టర్ హరీష్ డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ రమేష్ డాక్టర్ బట్టు వెంకన్న ఎన్వీ కృష్ణారావు జెవి రామకృష్ణ తమ్మిశెట్టి శ్రీనివాసరావు పేరాల శ్రీనివాసరావు మోదుగు వెంకటేశ్వర్లు విక్రమ్ రజిత సాదిక్ ఆలీ శంకర్ రాజు టీఎన్జీవోస్ నాయకులు గుంటపల్లి శ్రీనివాసరావు గంగవరపు బాలకృష్ణ తాళ్లూరి శ్రీకాంత్ దుర్గాప్రసాద్ పెన్షనర్స్ అసోసియేషన్ నుంచి ఏపూరి మధుసూదన్ రావు చెరుకుపల్లి సుధాకర్ రావు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# ఆన్లైన్ విధానం ద్వారా బాలలు లైంగిక వేధింపులకు గురి కాకుండా కాపాడుకుందాం.. సైబర్ క్రైమ్ ఏసిపి విజయ్ కుమార్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

బాలలు ఆన్లైన్ విధానంలో లైంగిక దాడులకు గురికాకుండా ఉండడానికి తల్లిదండ్రులకు సరైన అవగాహన అవసరమని వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ క్రైమ్ విభాగం అసిస్టెంట్ కమిషనర్ పోలీస్ విజయ్ కుమార్ అన్నారు. సోమవారం సుబేదారిలోని అసంత భవన్ ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సంరక్షకులకు ఆన్లైన్ వేధింపుల నుంచి బాలల సంరక్షణ తల్లిదండ్రుల పాత్ర అనే అంశంపై జరిగిన సదస్సులో ముఖ్య అతిథులుగా పాల్గొన్న విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో తెలిసిన వారు మాత్రం ఎక్కువగా బాలల పట్ల లైంగిక దాడులకు పాల్పడుతున్నారని తెలియని వారి కంటే తెలిసిన వారి పట్ల పిల్లల్ని అప్రమత్తంగా అప్రమత్తంగా ఉండడానికి పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూ ఆన్లైన్లో వారు చేస్తున్న కార్యకలాపాలను తరచుగా గమనిస్తూ పిల్లలు ఏదైనా వేధింపులకు గురైనట్టయితే పిల్లల్ని వాడు తప్పుగా భావించి వాళ్ళని శిక్షించకుండా పిల్లల్ని అర్థం చేసుకొని అట్టి వేధింపుల నుంచి వారిని సంరక్షించే విధానంగా నేటి సమాజంలో ఉన్న తల్లిదండ్రులు అవగాహన కల్పించుకున్నప్పుడు మాత్రమే పిల్లలు ఆన్లైన్లో ఎటువంటి వేధింపులకు గురికారాన్ని తెలియజేశారు అంతేకాకుండా ప్రస్తుత సమాజంలో వయస్సుతో భేదం లేకుండా పురుషులు మహిళలు సైబర్ క్రైమ్ ద్వారా ఆర్థికంగా నష్టపోతున్నారని దీనిపైన కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ముఖ్య రిసోర్స్ పర్సన్ గా పాల్గొన్న మాయ చేసి ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ జన్ను క్రాంతి అరుణ్, సైబర్ విభాగం



పోలీస్ కిషోర్ కుమార్, లు హాజరు కాగా ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ కోఆర్డినేటర్ బత్తుల కరుణ అధ్యక్షత వహించగా ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్ సిడబ్ల్యుసి సభ్యుదు డాక్టర్ సుధాకర్, భాస్కర్ ఎఫ్ఎంఎం సంస్థ నుండి సుదర్శన్, అజయ్ కుమార్ తో పాటు డెబ్బయి మంది తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అణగారిన జీవితాలకు అక్షరధారులు అంబేద్కర్-పూలే

### కవి,రచయిత ఏబూషి నర్సింహ్మ

### భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం ఆద్వర్యంలో పూలే-అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

అణగారిన జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయులు జ్యోతీరావు పూలే-అంబేద్కర్ అని తెలంగాణ సాహితీ హైదరాబాద్ నగర అధ్యక్షులు,కవి ఏబూషి నర్సింహ్మ అన్నారు. మునిపంపుల గ్రామంలో భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం ఆద్వర్యంలో జ్యోతిరావు పూలే-అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన సెమినార్ కు ముఖ్య వక్తగా హాజరయ్యి మాట్లాడుతూ అంటరానితనం,అసమానతలు రూపుమాపడం కోసం తమ జీవితాలను త్యాగం చేసి చరిత్రలో నిలిచారు. చదువు అందరి హక్కు అని క్రింది వర్గాలకు చదువును అందించి చైతన్యవంతమైన సమాజాన్ని నిర్మించారు. భూమి పంచాలని,పరిశ్రమలు జాతీయం చేయాలని,అందరికీ సమాన హక్కులు కల్పించాలని పోరాడినవారు. నేటి యువత పూలే, అంబేద్కర్ మార్గాన్ని అనుసరించి నయా ఆదిపత్యాన్ని దును మాడేందుకు కంకనబద్దులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం నిర్వాహ కులు బొడ్డుపల్లి వెంకటేశం,గంటెపాక శివ కుమార్,తొలుపునూరి చంద్ర శేఖర్, గాదె శోభారాణి, యాదాసు దుర్గయ్య,జంపాల అండాలు,నోముల రమేష్, భూడిద భిక్షం,మేడి బాషయ్య,గంటెపాక శ్రీధర్,జంపాల దినేష్,బత్తిని సందిప్ తదితరులు పాల్గొన్నారు.

# కవి సమ్మేళనంలో ప్రతిభను చాటిన చేర్యాల కవులు

**చేర్యాల,ఏప్రిల్ 15 అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమి,తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో రవీంద్ర భారతి హైద్రాబాద్ లో పద్య సారస్వత పీఠం వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన శత పద్య కవి సమ్మేళనం లో శ్రీ క్రోధి ఉగాది మరియు శ్రీరామనవమి పర్వ దినముల పై పద్య కవితా పఠనం చేయుటకు గాను సిద్దిపేట జిల్లాకు చెందిన చేర్యాల కవులు మ ంగళగిరి రామచంద్రమూర్తి, గుళ్ళపల్లి తిరుమల కాంతికృష్ణ, ఉప్పల ప్రభాకర్, మల్లా వజ్జల చంద్రశేఖర శర్మ లను ఆహ్వానం మేరకు సమ్మేళనంలో పాల్గొని ప్రతిభను చాటినారు. ఈ సందర్భంగా పీఠం అధ్యక్షులు అవుసుల భాను ప్రకాష్, కార్యదర్శి మర్మాముల దత్తాత్రేయ శర్మ, ముఖ్య అతిధులు కసిరెడ్డి వెంకట్ రెడ్డి , మరియు ఈస్ట్ జోన్ డిసిపి రావుల గిరిధర్ ఐపీఎస్, సినీ నటులు సీవీల్ నరసింహారావు, సినీ రచయిత ఆకెళ్ళ చేతుల మీదుగా కవులను ఘనంగా సన్మానించారు. అనంతరం వీరిని చేర్యాల రచయితల సంఘం తరపున ఎలికట్టె అయిలయ్య, రామాంజనేయులు,ఉపేందర్ రావు , అంబటి అంజయ్య, ఉమా దేవి, మున్సిపల్ చైర్మన్ స్వరూప శ్రీధర్ రెడ్డి, వైఎస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి మరియు బ్రాహ్మణ పరిషత్ వారు అభినందించారు.



# స్మార్ట్ కిడ్జ్‌లో ఆనందోత్సవాలతో గ్రాడ్యుయేషన్ డే

### -ఒలంపియాడ్ లలో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెడల్స్

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో సోమవారం ఆందోత్సవాలతో గ్రాడ్యుయేషన్ డే జరిగింది. పాఠశాలలో చివరి తరగతి 5వ తరగతి విద్యాభ్యాసాన్ని పూర్తి చేసిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే పట్టాలు అందించారు. నర్సరీ నుంచి మొదలుకొని గత 8 సంవత్సరాలుగా వివిధ అన్ని తరగతులు చదివి 5 వ తరగతి విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు పట్టాలు అందుకొని సంబురంగా గడిపారు. దీంతోపాటు వివిధ ఒలంపియాడ్ లలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ బహుకరిం చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ గత 8 సంవత్స రాలుగా తమ పాఠశాలలో విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించామని తెలిపారు. ప్రతి ఏటా ఇన్స్పైర్ సైన్స్ ఎక్స్పో తో పాటు క్రీడలు సాంస్కృతికం పర్వదినాల నిర్వహణ మహనీయుల జయంతోత్సవాలు సాంస్కృతి సాంప్రదాయాలు పెంపొందించే ఉత్సవాలు స్కూల్ డే ల నిర్వహణ తదితర అన్ని అంశాలలో విద్యార్థులను చదువుల్లో ఆల్ రౌండర్లుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమకు వెన్నుదన్నుగా నిలిచి







అనునిత్యం ప్రోత్సహించడం మధురానుభూతిని కలిగిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిరాహార దీక్ష చేయుటకు అనుమతి ఇవ్వాలని వినతి...

### -అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలి....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ పట్టణంలో బతుకమ్మ కుంట ఏరియా నందు సర్వే నెంబర్ 86 లో గల 20వ ప్లాటు(216 గజాలు) రుద్రాంగి శ్రీశైలం పేరిట ఉండగా మున్సిపల్ అధికారులు వేరే వారిపై అనుమతులు ఇవ్వడం జరిగిందని దీనిపై సదరు ప్లాట్ యజమాని రుద్రాంగి శ్రీశైలం సోమవారం జనగామ ఆర్డీవో కార్యాలయంలో అక్రమంగా అనుమతి ఇచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారి పై చర్యలు తీసుకొని ఆ అనుమతి రద్దు చేయాలని, లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరంతరం నిరాహార దీక్ష చేయుట కొరకు అనుమతి ఇవ్వాలని ఆర్డీవో కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ ఇట్టి ప్లాటు కు సంబంధించినది కోర్టులో కేసు నడుస్తున్న విషయం తెలిసి కూడా కబ్జా చేయుటకు చూస్తున్నా వారికి మున్సిపల్ అధికారులు ఏ విధంగా ఇళ్ళు కట్టుకొనుటకు పర్మిషన్ ఇచ్చారు అని, అదేవిధంగా ఇట్టి అక్రమాలపై జనగామ ఆదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, జనగామ ఆర్డీవో లకు పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. దీనిపై తక్షణమే అధికారులు న్యాయ అన్యాయలు తెలుసుకుని తనకు న్యాయం చేయాలని కోరారు.

# మానవత్వం చాటుకున్న ఎస్ఆర్ఆర్ అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి

**అక్షిత ప్రతినిధి రాయపర్తి**

తల్లిదండ్రులను కోల్పోయి నిలువ నీడ లేక ఇబ్బందులు పడుతున్న చిన్నారికి అన్నీ తానై అండగా నిలిచారు ఎస్ఆర్ఆర్ ఇన్ఫ్రా సంస్థల అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. మండల కేంద్రానికి చెందిన ఐత యకయ్య 11 ఏళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, తల్లి కొమరమ్మ మూడు నెలల క్రితం మృత్యువాత పడడంతో రేణుక అనాధగా మారింది. పూరి గుడిసెలో నివాసం ఉంటూ చిన్న వయసులోనే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ క్రమంలోనే చిన్నారి విషాద గాధను సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న శ్రీనివాస్ రెడ్డి చిన్నారి ఉండేందుకు రెండు లక్షల రూపాయల నిధులతో ఇల్లు, బాత్రూం నిర్మించి అంబేద్కర్ జయంతి సందర్భంగా నేడు గృహప్రవేశం చేశారు. చిన్నారి సంరక్షణ సహా ఆమె చదువుకు అన్ని విధాల తోడ్పాటు అందిస్తామని ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ఎంతోమందికి మార్గదర్శకంగా నిలిచిన శ్రీనివాసరెడ్డి ఈ చిన్నారి రేణుకను ఆదుకోవడం పట్ల పలువురు ప్రశంసల వర్షం



కురిపించారు. ఈ కార్యక్రమంలో ల్యాతాకుల మధుకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, బాబు, ఉల్లెంగల నరసయ్య, సుధాకర్ రెడ్డి, సంధి అమ్మి రెడ్డి, యాకయ్య గాడిపెల్లి, ఐత రాజు వారి బంధువులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

